# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

బుధవారం 31, జనవరి 2024 16 పేజీలు







## ఓటర్ జాబితాను 100శాతం పారదర్శకంగా సిద్ధం చేయాలి

జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ పరిశీలకులు బాల మాయాదేవి

2వ పేజీలో...



# ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఎదురు కాల్పులు

## ముగ్గురు జవాన్ల మృతి

భద్రాచలం, ప్రభాతవార్త: ఛత్తీస్‌ఘఢ్ సరిహద్దులోని టేకల్‌గూడెం గ్రామంలో మంగళవారం సాయంత్రం మావోయిస్టులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు సీఆర్పిఎఫ్ జవాన్లు మృతి చెందగా, మరో 14 మంది గాయపడ్డారు. టేకల్‌గూడెం గ్రామం బీజాపూర్, సుక్మా జిల్లాల సరిహద్దులో ఉంది. నక్సల్స్ కార్యకలాపాలకు చెక్ పెట్టేందుకు భద్రతా బలగాలు ఆ ప్రాంతంలో క్యాంపును ఏర్పాటు చేశాయి. ఇది స్థానికులకు కూడా ప్రయోజనం చేకూరుస్తుందని, శిబిరాన్ని ఏర్పాటు చేసిన తర్వాత, జొనాగూడ, అలిగూడ ప్రాంతంలో సీఆర్పీఎఫ్ కోబ్రా, జిల్లా రిజ్వర్ గ్రూపులు స్పెషల్ టాస్క్ ఫోర్స్‌ల సిబ్బందితో కూడిన బలగాలపై మావోయిస్టులు కాల్పులు జరిపారు. మావోయిస్టులు జరిపిన ఈ కాల్పుల్లో ముగ్గురు జవాన్లు మృతి చెందగా, 14 మంది గాయపడ్డారు. అనంతరం భద్రతా బలగాలు ఎదురు కాల్పులు జరపడంతో మావోయిస్టులు అడవిలోకి వెళ్లిపోయారు. గాయపడిన సిబ్బందిని చికిత్స నిమిత్తం రాయ్‌పూర్‌కు తరలించారు.

# మద్యం మాఫియా.. బరితెగింపు

2 లో..




- తెలంగాణ నుంచి ఆంధ్రాకు స్మగ్లింగ్
- వేలేరుపాడులో పట్టుబడ్డ ఎన్‌డిపి మద్యం ప్రియులనుంచి రూ.లక్షలు లూటీ
- మానవత్వం మరచి రక్తం తాగేస్తున్నారు
- హద్దూఅదుపూ లేని ధరలతో నిలువు దోపిడి
- నిత్యం బరితెగించి విచ్చలవిడి ఎగుమతులు
- అడ్డుకోవాల్సిన అధికారుల మొద్దునిద్ర

## సిఎం రేవంత్ ఆదేశాలు బుట్టదాఖలు

అశ్వారావుపేట-ప్రభాతవార్త : వ్యాపారమన్నాక ఏదో ఒక అడ్జస్ట్‌మెంట్ అనాదిగా ఉన్నదే. దాన్ని అడ్డుకోవడమో అరికట్టడమో కానిపని. లిక్కర్ బిజినెస్‌లో మరీను. అన్నీ అతిక్రమణలే. కాకపోతే తల్లికి కూడా మరుగు కావాలంటారు చూశారా..,ఆ హద్దుల్లోనే వ్యవహారాలు గుట్టుగా నెట్టుకుంటూ పోవాలి. ఇదివరలో అలాంటి వాతావరణం ఉండేది. కానీ ప్రస్తుతం తెలంగాణా లోని కొందరు మద్యం లైసెన్స్‌హోల్డర్లు ఆంధ్రప్రదేశ్‌కి తెలంగాణా మద్యాన్ని విచ్చలవిడిగా ఎగుమతి చేస్తూ రూ.కోట్లు గడిస్తున్నారు. నాటి ఖమ్మం జిల్లా నుంచి రాష్ట్ర విభజనలో వేరుపడ్డ వేలేరుపాడు-కుక్కునూరు-జీలుగుమిల్లి మండలాలు ఆంధ్రాలో ఉంటాయి. అక్కడి సరుకు నాణ్యమైంది కాదని, ఎంత తాగినా కనీసం కళ్ళుమూతపడవనే భావన చాలాకాలంగా అక్కడి మద్యం ప్రియుల్లో నాటుకు పోయింది. ఇదిగో ఈ బలహీనతనే అడ్డుపెట్టుకుని కొందరు లిక్కర్ మారాజులు రెచ్చిపోతున్నారు. నిత్యం రూ.5 నుంచి రూ.10లక్షలకు పైగా ఖరీదైన తెలంగాణా మద్యంని రాష్ట్రం దాటించేసి కోట్లకు పగడలెత్తుతున్నారు. దీనికి అడ్డుఅదుపూ లేదు.

## స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ప్రియాంక అల




8 లో..

కొత్తగూడెం, జనవరి 30 – ప్రభాతవార్త: స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను, పోరాటాలను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీవర్ధంతి సందర్భంగా ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి అమరుల సంస్మరణార్థం రెండు నిమిషాలు

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సమన్వయంతో పనిచేయాలి

అధికారులకు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఆదేశాలు

9 లో..



## విద్యానగర్ కాలనీలో కబ్జా కోరులు

### నకిలీ డాక్యుమెంట్లతో 18 ఎకరాల భూమి కబ్జా

- ఏజెన్సీ చట్టాలను అడ్డం పెట్టుకుని భూ దందా
- కోర్టులో ఉన్న భూమిలో నిర్మాణ పనులు ఎలా చేపడతారు.?
- అమ్మకాలు కొనుగోళ్ల పేరుతో హై డ్రామా
- 1954 నుంచి యజమానులుగా మేమే ఉన్నాం : బాధితులు



2 లో..

# మద్యం మాఫియా బరితెగింపు

(మొదటి పేజీ తరువాయి..)

లైసెన్స్డ్ దుకాణాల్లో ఎంఆర్‌పి కన్నా గరిష్ఠంగా 40శాతం అదనంగా వసూలు చేస్తున్నట్లు ప్రభాతవార్త వద్ద పక్కా ఆధారాలున్నాయి. రవాణా-ఇతర ఖర్చులన్నీ కలిపి ఆంధ్రాప్రాంతంలో దీనిధర 60శాతం అదనంగా అమ్ముతున్నారు. సరే అది మన ప్రభుత్వం కాదు. అక్కడి అధికారులు చూసుకోవాలి. ఇక్కడ పాయింటేంటంటే దాయాది రాష్ట్ర ప్రియుల బలహీనతలను అడ్డుపెట్టుకుని మన భూభాగంలో కోట్లు దండుకుంటున్నారు. కనీస కనికరం లేదు. డబ్బే ప్రధానం. ఎవరెలా ఛస్తే మాకేంటి మాక్కావలసింది ఆస్తులు కూడబెట్టడం. కేవలం ఇదే కాన్‌సెప్ట్‌తో సాగుతున్నదిక్కడి లిక్కర్ వ్యాపారం. దీనికి సంబంధించిన ఎన్నో భిన్న కోణాలను ప్రభాతవార్త అందించనున్నది. ప్రస్తుతానికి ఇతర రాష్ట్రాల ఎగుమతులు.,దాని తాలూకు అక్రమాల భాగోతాలిలా ఉన్నాయి.

**వేలేరుపాడులో పట్టుబడ్డ తెలంగాణా మద్యం :**

మొన్న 25వ తేదీన వేలేరుపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.99440 ల విలువైన తెలంగాణా మద్యం పట్టుబడింది. ఎంహెచ్ బ్రాందీ 180ఎంఎల్ బాటిళ్ళు 180. వీటి విలువ మొత్తం రూ.24480లు. అలానే ఓల్డ్‌ఎడ్మిరల్ (వివిఎస్‌ఓపి) 180ఎంఎల్.,విలువ రూ.15600లు. నాకౌట్ బీర్‌బాటిళ్ళ విలువ రూ.59360లు. కుక్కునూరు సిఐ వి.శ్రీనివాసరావు, వేలేరుపాడు ఎస్ఐ లక్ష్మినారాయణలు దీనిపై క్రైంనెంబర్: 31/2024 అండర్ సెక్షన్ 34(ఎ) ఎపి ఎక్సైజ్ ఎమెండ్‌మెంట్ ఏక్ట్‌కింద కేసు నమోదు చేసి, ఇవి నాన్‌డ్యూటీ పెయిడ్ మద్యం బాటిళ్ళుగా ధృవీకరించారు. అంతే కాదు వాటిమీది "బార్‌కోడ్స్‌ని కోడ్ చేయగా.,తెలంగాణా లోని ఓ లైసెన్ ్డ మద ్యం దుకాణం పేరు" ట్రేసయింది. ఇందాకే చెప్పినట్లు ఆ రాష్ట్రంలోని మందు కిక్కుఇవ్వదనే ప్రచారం బాగా ముదిరిన క్రమంలో మన సరుక్కి విపరీతమైన డిమాండ్ పెరిగింది. ఇంకేముంది తెలంగాణా మద్యం దుకాణాలను దక్కించున్న వారికి సిరులు కురిపిస్తున్నది. కోటానుకోట్లు దండుకుంటున్నారు. అక్రమానికి అడ్డులేదు. అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులకు వారం వారం మామూళ్ళు. ఇవీ లక్షల్లోనే ఉంటున్నాయి. ఆ రాష్ట్రముఖ్యమంత్రి స్వయంగా రంగంలో దిగినా ఈ దొంగ రవాణాన్ని పట్టుకునే పరిస్థితి లేదు. దీంతో ఆడింది ఆట పాడింది పాట.

**ఎగుమతులను అడ్డుకోవడం కూడా అధికారుల బాధ్యతే :**

ఎక్సైజ్ అధికారులు వారికి నిర్దేశించిన ప్రాంతాల్లో అక్రమాలను ఎలాగూ అడ్డుకోలేకపోతున్నారు. కనీసం ఇతర రాష్ట్రాల రవాణానైనా ఆపాలికదా. అదీ లేదు. మొద్దు నిద్ర నటిస్తున్నారు. ఏమత్తు పదార్థమైనా (ఇన్‌టాక్సికెంట్స్) ఏదేని ప్రత్యేక పరిస్థితుల్లో ఇతర రాష్ట్ర భూభాగాలకు రవాణా చేయాలంటే., తెలంగాణా ఎక్సైజ్ ఏక్ట్-1968(ఏక్ట్‌నెంబర్:17ఆఫ్68)లోని సెక్షన్ 12 ద్వారా జిల్లా ఎక్సైజ్ అధికారి హోదాకు తగ్గని వారి నుంచి పర్మిట్ పొందాలి. అంతేకాదు ఈచట్టంలోని 7వ ఛాప్టర్ 34వ పారాను చదువుకుంటే.,పర్మిట్‌ఏరియా దాటి మద్యాన్ని ఎవరైనా ఎగుమతులు చేస్తుంటే (అది ఇతర రాష్ట్రమైనా-దుకాణపరిధిని అతిక్రమించినప్పుడైనా) ఎక్సైజ్ అధికారులు ఆ దొంగ రవాణాని అడ్డుకుని తీరాలి. ఇందుకు పెనాలిటీలు శిక్షల ప్రొవిజన్లు కూడా ఉన్నాయి. దోషులుగా తేలితే 3నెల్లనుంచి మూడేళ్ళ దాకా జైలుశిక్ష తప్పదు. అసలు అధికారులు పట్టుకోవాలి కదా. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అక్రమ మద్యం వ్యాపారాలను అరికట్టాలని ఆకాంక్షించారు. కానీ అందుకు విరుద్ధంగా క్షేత్రస్థాయిలో కొందరు లైసెన్స్‌హోల్డర్లు పేదవాడి బతుకుని చింపేస్తున్నారు. ప్రభాతవార్త ఆధ్వర్యంలో కొన్ని ఆధారాలను ఓ ఆబ్కారీ అధికారికి పలుమార్లు పట్టిచ్చినా "చర్యలు తీసుకుంటాం" అని మాత్రమే స్పందిస్తున్నారు. మరి అవెప్పుడో ఏమిటో సార్‌కే తెలియాలి.

# ఓటర్ జాబితాను పారదర్శకంగా సిద్ధం చేయాలి

## జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ పరిశీలకులు బాల మాయాదేవి

**ఖమ్మం, జనవరి 30, ప్రభాతవార్త ః**

జిల్లాలో ఓటర్ జాబితాను 100శాతం పారదర్శకంగా సిద్ధం చేయాలని ఖమ్మం జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ పరిశీలకులు, చీఫ్ రేషనింగ్ అధికారిణి, హైదరాబాద్ బి బాల మాయాదేవి మంగళవారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌తో కలిసి ఎస్ఎస్ఆర్ 2024కు సంబంధించి ఓటరు జాబితా రూపకల్పనపై ఆర్వోలు, ఏఆర్వోలతో జిల్లా ఎలక్ట్రోరల్ పరిశీలకులు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశీలకలు మాట్లాడుతూ.... ఎస్ఎస్ఆర్ 2024 ప్రక్రియలో ప్రతి అంశంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఫోటో సిమిలర్ ఎంట్రీ , డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీల విషయమై యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ సూచించిన కాలపరిమితితో ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ధరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల జిల్లాలో ఓటింగ్ శాతం చాలా బాగా జరిగిందని, మంచి ఓటరు జాబితా రూపిందించి ఎన్నికలు విజయవంతంగా చేపట్టిన జిల్లా ఎన్నికల అధికారి, ఎన్నికల అధికారులను ఎలక్ట్రోరల్ రోల్ పరిశీలకులు అభినందించారు. ఈ సమీక్షలో జిల్లా ఎన్నికల అదికారి, కలెక్టర్ విపి గౌతమ్ జిల్లాలో చేపడుతున్న ఎస్ఎస్ఆర్ 2024 ప్రక్రియపై పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 18-19సంవత్సరాల వయస్సు వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి ఓటరుగా నమోదులు చేయించినట్లు తెలిపారు. ఓటరు జాబితాలో సుమోటోగా సవరణలు చేశామన్నారు. ఆబ్సెంట్, షిఫ్ట్, డెత్ ఓటర్ల విసయంలో ఫారం 7 ద్వారా ధరఖాస్తులు స్వీకరించామన్నారు. జాబితాపై అభ్యంతరాలు స్వీకరించామని, తనిఖీలు జరుగుచున్నవని ఆయన తెలిపారు. 31పోలింగ్ కేంద్రాల పేరు మార్పుకు ప్రతిపాధనలు సమర్పించామన్నారు. ఇపి రేషియో 699గా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఎపిక్ కార్డుల పంపిణీ 10 నవంబర్ 2023 వరకు అప్‌డేట్ అయిన ధరఖాస్తుదారులకు చేపట్టినట్లు, అసెంబ్లీ ఎఇన్నకల తర్వాత ధరఖాస్తుదారులకు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. 100సంవత్సరాల పైబడి వయస్సు గల ఓటర్ల విషయమై క్షేత్ర స్థాయి తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎస్ఎస్ఆర్ కార్యాచరణపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నియోజకవర్గ స్థాయిలో ప్రతి బుధవారం జిల్లా స్థాయిలో ప్రతి గురువారం సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్వీప్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు కళాశాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన తెలిపారు. గత పబ్లికేషన్ నుండి ఈ నెల 6న డ్రాఫ్ట్ పబ్లికేషన్ వరకు 3673ఓటర్లు చేరగా, 23037మంది తొలగింపులు చేసినట్లు, డ్రాఫ్ట్ పబ్లికేషన్ ప్రకారం 1216832మంది ఓటర్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. 26782మంది పిడబ్ల్యుడి, 18588మంది సీనియర్ సిటిజన్ ఓటర్లు ఉన్నారన్నారు. ఈ నెల 20,21వ తేదీల్లో చేపట్టిన ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో 1196 ఫారం 6, 413 ఫారం 7, 2374 ఫారం 8, మొత్తంగా 3983 ధరఖాస్తులు వచ్చాయన్నారు. 10 నవంబర్ 2023 నుంచి 24 జనవరి 2024వరకు 77582 ధరఖాస్తులు రాగా, 66258ధరఖస్తులు పరిష్కరించగా, 11324 ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని త్వరితగతిన పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పూర్తి పారదర్శకంగా ఓటరు జాబితా రూపకల్పనకు చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి సత్యప్రసాద్, డి మధుసూదన్ నాయక్, ఖమ్మం నగర పాలక సంస్థ సీనియర్ కమీషనర్ ఆదర్శ్ సురభి, ఆర్డీవోలు జి గణేష్, అశోక్ చక్రవర్తి, ఎస్డీసి ఎం రాజేశ్వరి, జిల్లా ఉపాదికల్పన అధికారి కె శ్రీరామ్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ శ్రీనివాస్, ఖమ్మం అర్బన్, ఖమ్మం రూరల్, వైరా, మధిర, సత్తుపల్లి మండల తహాశీల్దార్లు, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత

**ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ అధికారులు**

**కొణిజర్ల జనవరి 30 ప్రభాత వార్త:**



అక్రమంగా తరలిస్తున్న గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు వైరా ఎక్సైజ్ పోలీస్ అధికారులు తెలిపారు. వివరాలలోకి వెళ్తే డిప్యూటీ కమీషనర్ ప్రొహిబిషన్ ఎక్సైజ్, ఖమ్మం జి.జనార్ధనరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి జి.నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనికిల్లో భాగంగా మండల కేంద్రమైన కొణిజెర్ల శివారులో నిర్వహించిన తనిఖీలలో ఇద్దరు వ్యక్తుల నుండి సుమారు (13) కేజీల ఎండుగంజాయిని స్వాధీన పరుచుకొవడం జరిగినదని,పట్టుబడిన వ్యక్తులు ఆసిఫ్ నగర్, హైదరాబాద్ ప్రాంతానికి చెందినవారని . వీరు ఎండు గంజాయిని ఒడిషా నుండి హైదరాబాద్ తరలిస్తున్నట్లు తెలిసింది. పట్టుబడిన వ్యక్తుల వివరాలు ఆకాశ్ సింగ్, రూపేశ్ సింగ్ లుగా గుర్తించినారు. ఇట్టి ఎండు గంజాయి విలువ సుమారు మూడు లక్ష రూపాయల వరకు ఉంటుంది. ఇట్టి దాడులలో ఎక్సైజ్ అధికారులు రమ్య, కిరీటి, మమత మరియు సిబ్బంది బాస్య, రవి, సీతారాం, శ్రావణ్ కుమార్,నాగేంద్రమ్మ, ఉన్నారు. ఈ విషమై గంజాయితో పట్టుబడిన వారు ఏ దైనా వాహనాలపై వస్తూ పట్టుబడినరా, లేదా అనే పూర్తి విషయాలు తెలియాల్సి ఉంది.

# విద్యానగర్ కాలనీలో కబ్జా కోరులు

**చుంచుపల్లి, జనవరి 30 - ప్రభాతవార్త:**

మండలంలోని విద్యానగర్ కాలనీ పంచాయతీ పరిధిలోని 137/1, 137/3 నుంచి 137/9 వరకు 18 ఎకరాలు భూమి తమదేనని, 1954 నుంచి తమ తాత కల్లూరి కొమరయ్య యజమానిగా ఉండగా ఆయన తదనంతరం ఆ తండ్రి కల్లూరి సంజీవరావు (సంజయ్య) యజమానిగా కొనసాగుతున్నారని, ఈ భూమిలో ఒక్క సెంటు కూడా ఎవరికీ అమ్మలేదని, ఏజెన్సీ చట్టాలను అడ్డుపెట్టుకొని కొందరు రాజకీయ పలుకుబడితో తమ భూమిని కాజేయాలని చూస్తున్నారని కల్లూరి సంజీవరావు కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం విద్యానగర్ కాలనీలోని 18 ఎకరాల స్థలంలో చేపడుతున్న నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అక్రమంగా కోర్టు పరిధిలో వివాదంలో ఉన్న భూమిలో కొందరు బడా నాయకులందరూ కలిసి తమ భూమిపై కన్నేసి ఏజెన్సీ చట్టాలను అడ్డు పెట్టుకొని తమకు కాకుండా చేయాలని కుట్ర చేస్తున్నారన్నారు. 18 ఎకరాల్లో ఒక్క సెంటు భూమి కూడా తాము ఎవరికి అమ్మలేదని, భూమికి సంబంధించిన డాక్యుమెంట్లు, రెవెన్యూ రికార్డులు అన్నీ ఉన్నాయన్నారు. 1967లో అప్పటి ఇల్లెందు తహసీల్దార్ భూమి సిస్తు చెల్లించాల్సిందిగా నోటీసులు జారీ చేయగా, దానికి సంబంధించిన భూమిశిస్తును సైతం చెల్లించిన రశీదును ఇచ్చారని అన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు తెలంగాణ ధరణిలో ఉందని, పలుమార్లు సంబంధించిన తహసల్దార్‌కు వినతి పత్రం ద్వారా వారసత్వంగా పట్టాదారు పాస్ పుస్తకాలు తమ పేరున మార్పు చేయాలని అర్జీ పెట్టుకున్నామని అన్నారు. దీనికి అట్టి 18 ఎకరాల భూమి కోర్టు వివాదంలో ఉన్నందున ఇవ్వలేమని మెమో ఇవ్వడం జరిగిందన్నారు.

18 ఎకరాలకు సంబంధించి ఆక్రమణదారులవి అన్ని లింకులతో కూడుకున్నవేనని, వారు తమ వద్ద కొన్న దాఖలాలు లేవని, ఈ భూమిని కొన్నామని నకిలీ పత్రాలు సృష్టించి వాటిని అడ్డం పెట్టుకొని 18 ఎకరాల్లో రియల్ ఎస్టేట్ మాఫియాతో ఆక్రమణదారులు కలిసి తమ కుబుంబాన్ని మోసం చేస్తూ ప్లాట్లు చేసి అమ్మి లక్షల రూపాయలు దండుకున్నారని, వాటికి తమకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. అసలు ఈ భూమిని తాము వాళ్లకు కానీ, వేరే వాళ్లకు కానీ అమ్మిన దాఖలాలు లేవని స్పష్టం చేశారు.

**- 18 ఎకరాలపై ఆక్రమణదారుల డేగ కన్ను**

18 ఎకరాల భూమి తతంగం తెలుసుకున్న ఆక్రమణదారులు ఆ భూమిపై డేగకన్ను వేశారని, ఇందుకు భూమికి సంబంధించిన నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి పానకంలో పుడకలా మధ్యలో దూరి ఈ భూమి తమదేనని అజమాయిషీ చెలాయిస్తున్నారని తెలిపారు. ఏజెన్సీ చట్టాలను అడ్డుపెట్టుకొని అటు అధికారులను, ఇటు కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారని, అమాయక ప్రజలకు సైతం జులుం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. 18 ఎకరాలకు సంబంధించి ఆక్రమణదారులకు ఎటువంటి సంబంధం లేదని, వారికి అమ్మలేదని, ఈ భూమిపై సర్వహక్కులు తమకే ఉన్నాయని, వారి వద్ద ప్లాట్లు తీసుకొని నిర్మాణం చేపడుతున్నువారు ఈ భూమి వివాదంలో హైకోర్టు పరిధిలో ఉన్నందున నిర్మాణాలు ఆపాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా 18 ఎకరాల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని, అయినా కానీ అధికారులు ఫ్లెక్సీలు సైతం ఏర్పాటు చేసినా కానీ ఆ ఆదేశాలను కూడా బేఖాతరు చేస్తూ యధేచ్చగా బడా రాజకీయ నాయకుల అండదండలతో నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. 18 ఎకరాలకు సంబంధించిన భూమి వివాదం హైకోర్టులో ఉన్నందున కోర్టు ఆదేశాలను గౌరవిస్తూ తీర్పు వెలువడేంత వరకు ఆ భూమిలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదని, కోర్టు తీర్పు అనంతరం జరిగే పరిణామాలకు తాము బాధ్యులము కాదని కల్లూరి కుటుంబ సభ్యులు తెలిపారు.

## బాబు చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేయూత

## నిరుపేదలకు భోజనం, పండ్లు పంపిణీ

**ఖమ్మం,జనవరి 30, ప్రభాతవార్త ః**

ఖమ్మం నగరంలోని జమీర్‌పుర గుట్టల బజార్‌లో ఉన్న కన్యకపరమేశ్వరి ఆయలం వద్ద మంగళవారం బిక్షాటన చేసే నిరుపేదలకు బాలు చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ చెరుకుపల్లి బాలు ఆధ్వర్యంలో చేయూత నందించారు. ఈ సందర్భంగా నిరుపేదలకు భోజన పొట్లాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసి తన ఔదార్యం చాటుకున్నారు. అనంతరం చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ బాలు మాట్లాడుతూ.... సామాజిక సేవలో భాగంగా ఆనాధలకు, వికలాంగులకు సేవ చేయడం సంతోషంగా ఉందని, మానవసేవే మాదవ సేవగా భావించి అభాగ్యులకు అండగా ఉండాలన్న సంకల్పంతో తమ వంతుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యురాలు కుక్కల ప్రవళిక, కాటికాపరి జాంబవంతుడు, సొసైటీ సభ్యులు పంది వేణు, కె సైదులు, పడిశాల వీరస్వామి, కె కాశయ్య, గట్టికొండ చుక్కయ్య పాల్గొన్నారు.

# తేనేటీగల దాడిలో వివాహిత మృతి

### పిల్లలను కాపాడి తన ప్రాణాలు పణంగా పెట్టిన తల్లి

### భర్త, ముగ్గురు పిల్లలు క్షేమం

*పినపాక, జనవరి 30, ప్రభాతవార్త*

తేనేటీగల దాడిలో వివాహిత మృతి చెందిన ఘటన మండలంలో మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తూరు కాలనీకి చెందిన గొగ్గాల రవీందర్ భార్య సూర్యకాంతం (31) తన ముగ్గురు పిల్లలను తీసుకుని అమరారంలో ఆధార్ అప్‌డేట్ కోసం వారి ద్విచక్రవాహనంపై వెళ్లుతున్న క్రమంలో అమరారం గ్రామంలో రహదారి పక్కనే తాటిచెట్టుపై ఉన్న తేనేటీగలు ఒక్కసారిగా వారిపై



దాడి చేశాయి. వాహనం అదుపు తప్పి రోడ్డు పక్కకు వెళ్లింది, తేనేటీగల దాడినుంచి పిల్లలను కాపాడే క్రమంలో సూర్యకాంతం తన చీరను పిల్లల ముగ్గురిపై కప్పింది. పిల్లలంతా తేనేటీగల దాడినుంచి ప్రాణాలతో బయటపడ్డారు. తేనేటీగల గుంపు దాడి ఎక్కువగా జరగడంతో సూర్యకాంతం స్పృహ కోల్పోయింది. స్థానికులు స్పందించి ఆమెను పినపాక పిహెచ్‌సికి తరలించారు. వైద్యులు దుర్గాభవాని విషానికి సంబంధించి వైద్యం అందించినప్పటికి ఎటువంటి స్పందన లేకపోవడంతో వైద్యుల సలహా మేరకు ఆమెను కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం మణుగూరు 100 పడకల ఆస్పత్రికి తరలించారు. అప్పటికే దాడి ఎక్కువ జరగడంతో సూర్యకాంతం మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. స్వల్పగాయాల పాలైన రవీందర్, ముగ్గురు పిల్లలకు వైద్యసేవలు అందిస్తున్నారు. తన పిల్లలను కాపాడే క్రమంలో సూర్యకాంతం తన ప్రాణాలు కోల్పోయింది. పిల్లల రోదనలు చూసిన వారంతా కన్నీటి పర్యంతం అయ్యారు.

## జాతిపిత మహాత్మగాంధీకి ఐటిడిఏ పీవో ఘననివాళి



*భద్రాచలం ప్రభాతవార్త:*

స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను, పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని మనం ముందుకు పోవాలని, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ తెలిపారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఐటీడీఏ కార్యాలయపు సమావేశపు హాలులో ఐటీడీఏ అన్ని శాఖల యూనిట్ అధికారులు, సిబ్బందితో కలిసి అమరుల సంస్మరణార్థం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ.. భారతమాత విముక్తి కోసం జరిగిన స్వాతంత్ర్య సంగ్రామంలో ఎందరో ప్రాణాలు త్యాగం చేశారని, దేశ సముపార్జన కోసం అమరులైన ఆ త్యాగమూర్తుల జ్ఞాపకార్థం జాతిపిత గాంధీ వర్ధంతి జనవరి 30న అమరవీరుల దినోత్సవంగా



జరుపుకుంటున్నామని చెప్పారు. స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలను, ప్రాణ త్యాగాల స్ఫూర్తితో ఆదివాసీ గిరిజన ప్రజలకు సేవలు అందించాలని అన్నారు. స్వాతంత్ర్య సాధనలో మహాత్మా గాంధీ ప్రత్యేక పాత్ర పోషించారని చెప్పారు. స్వేచ్ఛ కోసం సత్యం, అహింసం మార్గాన్ని ఎంచుకొని పలు ఉద్యమాలు చేశారన్నారు. స్వాతంత్ర్యం సమర యోధుల పోరాటాలు, ప్రాణ త్యాగాలు వెలకట్టలేని వని చెప్పారు. అలాంటి మహనీయుల ఆశయాలు, విలువల స్ఫూర్తితో నేటి తరం గిరిజన యువత, మనం ముందుకు సాగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏడి అగ్రికల్చర్ భాస్కర్, ఏపీఓ పవర్ మునీర్ పాషా, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయండి

కామేపల్లి, జనవరి 30 ప్రభాతవార్త: రాష్ట్ర ద్వితీయ విద్య వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని కామేపల్లి మండల టీపీటీఎఫ్ అధ్యక్షులు గరికపాటి విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ మున్వార్ అహ్మద్ మంగళవారం పిలుపునిచ్చారు. మహాసభల విజయవంతం కోరుతూ మండలంలో ప్రచారం నిర్వహించారు. వచ్చే నెల 11,12వ తేదీల్లో ఖమ్మం నయాబజార్ స్కూల్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న మహాసభల్లో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అంతరాలు లేని విద్య, ప్రజల హక్కు, ప్రభుత్వ బాధ్యత అన్నారు. సంఘ సభ్యులు, ఉపాధ్యాయులు బాధ్యతల కోసం నిలబడి హక్కుల కోసం కలబడాలని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో సంఘ మండల కమిటీ సభ్యులు కొండి కుమారస్వామి, సీతారామరెడ్డి, మోహన్‌రావు, రత్నకిరణ్, పి.రాధ, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



భద్రాచలంలోని రెండు వేరేరు ప్రాంతంలో ఇంటి ముందు నిలిపి ఉంచిన ద్విచక్రవాహనాలు దొంగిలించిన వ్యక్తిని మంగళవారం పోలీసులు అదపులోకి తీసుకుని అరెస్టు చేశారు. వివరాలలోకి వెళితే .. ముల్కలపల్లి మండలం చెవిటిగూడెం గ్రామానికి చెందిన జుజ్జునూరి శ్రీను అనే వ్యక్తి ఈ దొంగతనాలకు పాల్పడ్డాడని నిర్ధారించి అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుండి రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని, రిమాండ్ పంపినట్లు టౌన్ పోలీసు అధికారులు వెల్లడించారు.

## వాహన తనిఖీల్లో పట్టుబడ్డ గంజాయి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త ::*

భద్రాచలంలోని ఆర్టీఏ చెక్‌పోస్టు, గోదావరి బ్రిడ్జి ఎక్సైజ్ చెక్‌పోస్టు వద్ద మంగళవారం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఖమ్మం పట్టణానికి చెందిన అద్దంకి పవన్ అనే వ్యక్తి వద్ద నుండి 26 కేజీల ఎండు గంజాయిని ద్విచక్ర వాహనంలో తరలిస్తుండగా ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తిని, అతని వద్ద ఉన్న ద్విచక్ర వాహనం, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నామని ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సర్వేశ్వర్ తెలిపారు. వారు ఆంధ్ర, ఒడిస్సా, బార్డర్‌లో గంజాంని కొనుగోలు చేసి ఖమ్మంకు తరలిస్తున్నట్లు విచారణలో తేలిందని పేర్కొన్నారు.

## చలాన్‌లపై రాయితీని సద్వినియోగం చేసుకోండి

## -ట్రాఫిక్ ఎస్సై ఎం.శ్రీనివాస్

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాహనాలపై ఉన్న పెండింగ్‌ల చలాన్‌లపై భారీ మొత్తంలో రాయితీ కల్పించిన విధితమే. కాగా బుధవారం చివరి తేదీ కావున వాహనదారులు త్వరపడి ఈ రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై ఎం.శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ .. ద్విచక్రవాహనాలు, ఆటోలపై 80 శాతం రాయితీ, కార్లుపై 60 శాతం, లారీలపై 60 శాతం, ఆర్టీసీ బస్సులపై 90 శాతం రాయితీ కల్పించిందని వివరించారు. కావున వాహనదారులు పెండింగ్ చలాన్‌లను పేటియం, టీఎస్ ఆన్‌లైన్, ఈ -చలాన్‌లు, లేదా మీ సేవా లాంటి ఆన్‌లైన్ సేవల ద్వారా చెల్లించి ట్రాఫిక్ పోలీసులకు సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

*కామేపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీలో సర్పంచ్ జాయి లూసీ ఆధ్వర్యంలో గాంధీజీ వర్ధంతి సందర్భంగా కుష్టు వ్యాధి నిర్మూలన దినోత్సవం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుష్టువ్యాది నిర్మూలనపై అవగాహన కల్పించారు. ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## గంజాయి రవాణా ముఠా అరెస్ట్



*అశ్వారావుపేట రూరల్, జనవరి 30 ప్రభాతవార్త:*

గుట్టుచప్పుడు కాకుండా ఆర్‌టిసి బస్సులో గంజాయి రవాణా చేస్తున్న ముఠాను ఎక్సైజ్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో వారి వద్ద దాదాపు 70 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక ఆంధ్రా, తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో ఎక్సైజ్ అధికారులు సాధారణ తనిఖీలు నిర్వహిస్తుండగా కాకినాడ నుండి సిరిసిల్ల వైపు వెళ్తున్న బస్సులో నలుగురు మహిళలు, ఒక వ్యక్తి వద్ద గల 5 బ్యాగులలో దాదాపు 70 కేజీల గంజాయిని గుర్తించారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకొని గంజాయిని స్వాధీనం చేసుకొని ఆప్కారి స్టేషన్‌కు తరలించారు.

## ఘనంగా సెంచరీ టెక్నో స్కూల్ వార్షికోత్సవం

*కల్లూరు, జనవరి 30, ప్రభాతవార్త*

కల్లూరులో గల సెంచరీ టెక్నో స్కూల్ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ఎంఈఓ దామోదర ప్రసాద్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో చదివి మంచి ఫలితాలను సాధించి అటు తల్లిదండ్రులకు, ఇటు పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ప్రభాకర్‌రావు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## ఎస్సైను కలిసి నాయకులు

*తల్లాడ, జనవరి 30, ప్రభాతవార్త*

రెండు రోజుల క్రితం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన బి. కొండల్‌రావును వివిధ పార్టీలకు చెందిన నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి మండలంలోని సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆపతి వెంకట రామారావు, రాయల రాము, అడపా సతీష్, వాడవల్లి నాగేశ్వరరావు, గాదె కృష్ణారావు తదితరులు ఎస్సైను కలిసిన వారిలో ఉన్నారు.

## మండలంలో నేడు ఎమ్మెల్యే పర్యటన

*తల్లాడ, జనవరి 30, ప్రభాతవార్త*



సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి బుధవారం తల్లాడ మండలంలో తొలిసారిగా అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యులవుతున్నట్లు గోపాలపేట సర్పంచ్ నల్లమోతు మోహన్‌రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్ వేర్వేరు ప్రకటనల్లో వెల్లడించారు. ఉదయం రైతు వేదికలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తారని, గోపాలపేటలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని వెల్లడించారు.

## బిగ్ హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో నూతన ప్రాజెక్ట్



*తల్లాడ, జనవరి 30, ప్రభాతవార్త*

మండల పరిధిలోని కుర్నవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం బిగ్ హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో నూతన ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. బిగ్ హెల్ప్ ఫౌండర్ అండ్ చైర్మన్ షేక్ చాంద్‌పాషా ఆర్థిక సహకారంతో ఈ ప్రాజెక్ట్‌లో సర్పంచ్ ఐలూరి లక్ష్మి, శీలం శ్రీనివాసరెడ్డి, షేక్ లాల్‌మహ్మద్ డోనర్స్‌గా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిగ్‌హెల్ప్ సంస్థ ప్రతినిధిగా షేక్ లాల్ మహ్మద్, గంగారం ప్రాజెక్ట్ డైరెక్టర్‌లతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ప్రభుత్వానికి, అధికారులకు, ప్రజలకు మధ్య వారధి "వార్త పత్రిక"

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



వార్త జాతీయ దినపత్రిక ప్రభుత్వానికి, అధికారులకు, ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తుందని, నిజాలను నిర్భయంగా రాయడంలో వార్త పత్రిక ముందు ఉంటుందని భద్రాచలం పట్టణంలోని పలువురు అధికారులు ఉద్ఘాటించారు. మంగళవారం వార్త పత్రిక రీజనల్ మేనేజర్ జాగు వెంకటరత్నం ఆదేశాల మేరకు టౌన్ రిపోర్టర్ సొల్లేటి శ్రీశ్రీ ఆధ్వర్యంలో వార్త పత్రికను భద్రాచలం పట్టణ తహసిల్దార్ శ్రీనివాసరావు, ప్రత్యేక జైలు సూపరింటెండెంట్ ఉపేందర్, టౌన్ ఎస్సైలు మధుప్రసాద్, పీ.వీ.ఎన్.రావు, ట్రాఫిక్ ఎస్సై ఎం.శ్రీనివాస్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. వార్త పత్రిక అనేక ప్రజా సమస్యలను ప్రచురించి ప్రభుత్వం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, ప్రజల, అధికారుల మన్ననలు పొందుతుందని కొనియాడారు. వార్త పత్రిక మరింత అభివృద్ధి చెంది, మరింత ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.

## జాతిపిత మహాత్మగాంధీకి ఘననివాళి

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :



జాతిపిత మహాత్మాగాంధీ 76వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చప్టా దిగువ, పాత మార్కెట్ ప్రాంతాల లోని మహాత్మ గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మహాత్మగాంధీ చేసిన సేవలను కొనియాడారు. ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు చారుగుళ్ళ శ్రీనివాస్, ప్రముఖ సంఘ సేవకుడు లయన్ గాదె మాధవరెడ్డి, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌గుప్తా, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ రేపాక శ్రీనివాస్, టీ.నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక కారుణ్య అనాథాశ్రమంలోని చిన్నారుల ఆహారం కొరకు 25 కేజీల బియ్యం అందజేశారు.

-మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో జాతిపిత మహాత్మగాంధీ 76వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న మహాత్ముని విగ్రహాన్ని ట్రస్ట్ నిర్వాహకులు మంచినీటితో శుభ్రం చేసిన అనంతరం పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొప్పుల మురళి మహాత్మగాంధీ చేసిన సేవలను కొనియాడారు. ట్రస్ట్ సభ్యులు నవీన్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

### -ట్రాఫిక్ ఎస్సై ఎం.శ్రీనివాస్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులు తప్పనిసరిగా అవగాహన కలిగి, బాహ్యసమాజానికి వివరించడానికి తమ వంతు పాత్ర పోషించాలని భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై ఎం.శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పట్టణంలోని మదర్‌థెరిస్సా డిగ్రీ, బీఈడీ కళాశాలలోని విద్యార్థులకు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ .. ఇళ్ళలో ఉన్నటువంటి తమ కుటుంబసభ్యులకు, తమ తోటి వారు ఎవరైనా వాహనాలు వాడుతూ ఉన్నట్లయితే హెల్మెట్ లైసెన్స్ ఇన్సూరెన్స్ వాహనాలకు సంబంధించినటువంటి కాగితాలు తప్పనిసరిగా తమ వెంట ఉంచుకుని ప్రయాణాలు చేయాలని, ఈ విషయాలన్ని వారికి అర్థమయ్యేలా మీరే వారికి వివరించాలని సూచించారు. ముఖ్యంగా మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా మీరు అర్థమయ్యేలా తల్లిదండ్రులకు వివరించాలని పేర్కొన్నారు.

## పాలకవర్గ సమావేశానికి అధికారులు సన్నద్ధం కావాలి

### -ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్

భద్రాచలం (ప్రభాతవార్త):



వచ్చే నెలలో జరగబోయే ఐటీడీఏ పాలకవర్గ సమావేశానికి ఎటువంటి అసౌకర్యం, లోటుపాట్లు కలగకుండా సంబంధిత యూనిట్ అధికారులు వారి యొక్క కార్యాలయం ప్రగతి నివేదికలతో పాటు, పెండింగ్ ఫైళ్లను క్లియరెన్స్ చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ సంబంధిత యూనిట్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం ఐటీడీఏ కార్యాలయంలోని వివిధ విభాగాలలో పనిచేయుచున్న యూనిట్ అధికారులతో వచ్చే నెలలో జరగబోయే ఐటీడీఏ పాలకవర్గ సమావేశానికి తీసుకోవాలసిన చర్యలపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐటీడీఏ కార్యాలయంలో జరగబోయే పాలవకర్గ సమావేశానికి గౌరవ తెలంగాణ రాష్ట్ర మంత్రులతో పాటు, శాసనసభ్యులు, ఇతర రాజకీయ ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్‌తో తదితరులు వివిధ శాఖల అధికారులు వారికి సంబంధించిన ప్రగతిని మంత్రుల సమక్షంలో ఐటీడీఏ అభివృద్ధి సంక్షేమ పథకాలు గిరిజనులకు ఏ విధంగా అమలు చేస్తున్నవి తదితర అంశాల గురించి చర్చించడం జరుగుతున్నందున, సంబంధిత యూనిట్ అధికారులు మీ శాఖకు సంబంధించిన ప్రగతిని గిరిజనులకు చేరవేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు సంబంధించిన అంశాలను, నివేదికల రూపంలో తయారు చేసుకొని ఉంచుకోవాలని, అలాగే బడ్జెట్‌కు సంబంధించిన ప్రపోజల్ వెంటనే పై అధికారులకు నివేదించి బడ్జెట్టు తెప్పించుకోవాలని, ఐటీడీఏ కార్యాలయంతో పాటు పరిసరాలు, కార్యాలయం గదులు సమావేశం హాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. గత పాలకవర్గ సమావేశంలో మంత్రి, శాసనసభ్యులు ఏఏ శాఖలకు సంబంధించిన అంశాలు, సమస్యల గురించి తెలియజేశారో వాటిని పరిష్కరించి నివేదికలు పంపించిన జాబితా సంబంధిత యూనిట్ అధికారులు వారికి తెలియజేయడానికి దగ్గర ఉంచుకోవాలని, ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన ఐటీడీఏపై చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉందని, అటువంటి చెడ్డ పేరు రాకుండా ప్రతి యూనిట్ అధికారి బాధ్యతగా తమ విధులు నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎస్ఓ సురేష్‌బాబు, డీఎంజీసిసి విజయ్ కుమార్, ఉద్యానవన అధికారి అశోక్ కుమార్, డిటిఆర్ఓ ఎఫ్ఆర్ శ్రీనివాస్, ఏడి అగ్రికల్చర్ భాస్కర్, ఏపీఓ పవర్ మునీర్ పాషా, ఆర్‌సిఓ గురుకులం వెంకటేశ్వరరాజు, మేనేజర్ ఆదినారాయణ, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన రావులపల్లి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రోహిత్‌రాజ్‌ను బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ నాయకుడు రావులపల్లి రాం ప్రసాద్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జాతీయ కుష్టువ్యాధి నిర్మూలన సందర్భంగా ప్రతిజ్ఞ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



జాతీయ కుష్టు నిర్మూలన సందర్భంగా దుమ్ముగూడెం మండలం పర్ణశాల పీహెచ్‌సీలో మెడికల్ ఆఫీసర్ డా.రేణు కారెడ్డి ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి నిర్మూలన గురించి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బందితో పాటు ప్రజలతో కలిసి పీహెచ్‌సీ ఆవరణలో మానవహారంగా ఏర్పడి కుష్టువ్యాధి నిర్మూలనపై ప్రతిజ్ఞను చేయించారు. పీహెచ్‌సీ వైద్యసిబ్బంది నాగేశ్వరరావు, పీహెచ్ఎన్, హెచ్‌వీ, ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, పలువురు ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీతమ్మ సాగర్ ఫేజ్ 2పై సమావేశం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం వద్ద గోదావరి నదిపై నిర్మిస్తున్న సీతమ్మసాగర్ ఫేజ్ 2 భూ నిర్వాసితులతో భద్రాచలం ఆర్డీవో మంగీలాల్ మంగళవారం సమావేశం నిర్వహించారు. పర్ణశాల గ్రామ సమీపంలో ఉన్న సీతవాగు వద్ద సీతమ్మ నారచీరల ప్రదేశం ప్రాంతంలో ఎలైన్మెంట్ మార్పు సందర్భంగా భూములు కోల్పోతున్న 15 మంది రైతులతో అవార్డు ఇంక్వేరీ గ్రామసభను నిర్వహించారు. సుమారు 18.20 ఎకరాల భూ నిర్వాసిత రైతాంగంతో సమావేశం నిర్వహించి వారి యొక్క అభిప్రాయాన్ని సేకరించారు. ప్రభుత్వ పరంగా తీసుకుంటున్న చర్యల గురించి రైతాంగానికి భద్రాచలం ఆర్డీవో వివరించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ పీ.చంద్రశేఖర్ పలువురు రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సర్పంచ్‌లకు సన్మానం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

సర్పంచ్‌ల పదవి కాలం బుధవారంతో పూర్తి అవుతున్న సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దుమ్ముగూడెం ఎంపీడీవో జీ.ముత్యాలరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ రేసులక్ష్మి అధ్యక్షతన సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు, హాజరుకావాలని, మధ్యాహ్నం 2 గంటలకు మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద సన్మాన కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఘనంగా మహాత్మగాంధీ వర్ధంతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు (అబ్బులు) ఆధ్వర్యంలో దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భారతదేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన కృషిని కొనియాడారు. ప్రజలందరూ గాంధీ మార్గంలో నడుచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు కనుబుద్ది దేవా, కత్రి రవీంద్రకుమార్, నాగార్జునరెడ్డి, చాట్ల నాగమణి, పలువురు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మౌళిక సదుపాయాల కొరకు ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించిన వ్యకాస

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలంలోని ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పనకై మండల ఎంపీడీవో వివేక్ రామ్‌కు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. బూర్గంపహాడ్ మండలంలో విపరీతమైన సమస్యలతో ప్రజలు తల్లడిల్లుతున్నారని, మంచినీరు సమస్య తీవ్రంగా ఉందని, ఏప్రిల్, మే ఎండల్లో మంచినీరు సమస్య భయంకరంగా ఉండే పరిస్థితి కనపడుతుందని తదితర సమస్యలపై ఎంపీడీవోకు వివరించినట్లు తెలిపారు. మండల కార్యదర్శి భయ్యా రాము, బర్ల తిరపతయ్య, కంతి ప్రతాప్, సూర్య రమేష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# 7వ గ్యారంటీగా విద్యా కమిషన్‌ను నియమించాలి

-విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి...-పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలి...- పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి....



ఎర్రుపాలెం,జనవరి 30, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన 6గ్యారంటీలతో పాటు 7వ గ్యారంటీగా విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసి విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదరనశి పారుపల్లి నాగేశ్వరరావు మంగళవారం డిమాండ్ చేశారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలో బొర్రా రామారావు ప్రాంగణంలో అధ్యక్షులు బండారు నాగరాజు అధ్యక్షతన జరిగిన 10వ మండల మహాసభలో ముందుగా జెండా ఆవిష్కరణను సీనియర్ ఉపాధ్యాయులు బండారుపల్లి రాజారావు ఎగురవేశారు. ఈ సందర్భంగా పారుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ.... విద్యారంగం తీవ్ర సంక్షోభంలో ఉందని ప్రభుత్వం విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసి విద్యారంగ బలోపేతానికి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. నూతన జాతీయ విద్యా విధానం రద్దుచేసి, శాస్త్రీయ, లౌకిక విలువలతో కూడిన విద్యా విధానం రూపొందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జాతయీ విద్యా విధానాన్ని తిరస్కరించాలని కోరారు. అదే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సర్వశిక్ష, కేజీబీవీ, గురుకులాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని, ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. స్కావెంజర్లను నియమించాలని, నిలిచిపోయిన పదోన్నతులు బదిలీలు పూర్తి చేయాలని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించటకు తగు చర్యలు తీసుకోవాలని, భోజన ధర పెంచి, బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. 317జీవో అమలు వల్ల స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, స్పౌజ్ బదిలీలు చేపట్టాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, పాఠశాలలో ఖాళీల భర్తీకి మెగా డీఎస్సీ నిర్వహించాలని కోరారు. ముందుగా యుటిఎఫ్ పతాకాన్ని బండారు రాజారావు ఆవిష్కరించారు. నివేదికను అనుమోలు కోటేశ్వరరావు ప్రవేశపెట్టారు. ఆర్థిక నివేదికను లంకా నాగేశ్వరరావు ప్రవేశపెట్టారు. సభ్యులు ఏకగ్రీవంగా నివేదికలు ఆమోదించారు. అనంతరం 2023-24వ సంవత్సరానికి గాను నూతన కిమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోనైనది.

## విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి: పిఓ



భద్రాచలం ప్రభాతవార్త: గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులతో పాసై వారి యొక్క విద్యాభివృద్ధిని వృద్ధి చేసుకోవడానికి కృషి చేస్తూ, వారికి ప్రత్యేక మెనూ ప్రకారం పౌష్టికారమైన ఆహారంతో పాటు వారి చదువుకు కావలసిన అన్ని రకాల వస్తువులు, సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం తన ఛాంబర్‌లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల కొరకు కొనుగోలు చేసిన పరీక్ష ప్యాడ్లు, జామెంట్రీ బాక్సులు, పెన్నులు, పెన్సిళ్ళు, గ్రాఫ్ బుక్, మ్యాప్ పాయింటింగ్ బుక్స్, నోటు పుస్తకములు సరఫరా చేయుటకు కొనుగోలు కమిటీ సమక్షంలో టెండర్‌దారులు సమర్పించిన దరఖాస్తులను వారి సమక్షంలో తెరిచి, ఆయన పరిశీలించి మన్నికైన వస్తువులను గుర్తించి పదవ తరగతి విద్యార్థులకు సకాలంలో సరఫరా చేసి వారి యొక్క విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించాలని, ఏ విద్యార్థి తక్కువ గ్రేడ్‌లో కాకుండా, ఏ గ్రేడ్‌లో పాస్ అయ్యే విధంగా సంబంధిత హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకునే విధంగా డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని, ఏటీడీఓలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి మణెమ్మ, ఏసీఎంఓ రమణయ్య, డిఎంజిసి విజయ్ కుమార్, ఇల్లందు ఏటీడీఓ రూపా దేవి, భద్రాచలం ఏటీడీఓ నరసింహారావు, టెండర్ దారులు పాల్గొన్నారు.

## కుష్టువ్యాధి నివారణపై అవగాహన

కామేపల్లి, జనవరి 30 ప్రభాతవార్త : జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతిని జాతీయ కుష్ఠ నివారణ దినంగా కామేపల్లి గ్రామ పంచాయితీతో పాటు అన్ని పంచాయితీలలో మంగళవారం నిర్వహించారుగ్రామ సభ నిర్వహించి కుష్టువ్యాధిపై ప్రజలలో ఉన్న అపోహలను తొలగించే విధంగా అవగాహన కల్పించారు.జిల్లా కలెక్టర్, సర్పంచ్ సందేశంను కూడా చదివి వినిపించిన అనంతరం కుష్టువ్యాధిపై ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమం 14రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కామేపల్లి గ్రామ పంచాయితీలో నిర్వహించిన సభలో సర్పంచ్ అజ్మీర అర్జున్, ఉప సర్పంచ్ రాయల లక్ష్మయ్య, వైద్యాధికారి డాక్టర్ నెల్లూరి చందన, డీపీఎంవో బి.కృష్ణహెచ్‌ఈవో బి.దూప్‌సింగ్, హెల్త్ సూపర్‌వైజర్ ఎం.రాజు, ఏఎన్‌ఎం ఉషా, హెల్త్ అసిస్టెంట్ గోవింద తిరుమలయ్య,పంచాయితీ కార్యదర్శి పి.అనిల్‌కుమార్, ఆశా కార్యకర్తలు, పంచాయితీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నర్సింగ్ ఫలితాల్లో సీతంపేట వాసి



చింతకాని, జనవరి 30, ప్రభాతవార్త మండల పరిధిలోని సీతంపేట గ్రామానికి చెందిన కొత్తపల్లి రామారావు ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన నర్సింగ్ ఆఫీసర్ ఫలితాల్లో విజయం సాధించారు. పేద కుటుంబంలో పుట్టి చదువుకునేందుకు కూడా స్తోమత లేని పరిస్థితుల్లో ఎంతో కష్టపడి ఇష్టంతో చదివి నర్సింగ్ ఫలితాల్లో రామారావుకిఉద్యోగం రావడం పట్ల పలువురు గ్రామస్తులు,పెద్దలు అభినందించారు. ఈ కా ర్య క్ర మంలో డాక్టర్ మౌనిక, ఈరులాల్, సత్యవతి, భాస్కర్, వెంకటిరెడ్డి, హీరాసింగ్, వెంకన్న, రాంమూర్తి, కాంతారావు, సదర్, కిషన్, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


## ఇస్లావత్ తండాలో వీడ్కోలు సభ



మహబూబాబాద్‌రూరల్,జనవరి30,ప్రభాతవార్త గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల పదవీకాలం ముగుస్తున్నందున మంగళవారం మండలంలోని ఇస్లావత్‌తండాలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బోడ లక్ష్మణ్‌నాయక్‌ను, వార్డు సభ్యులను ప్రజలు, అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జెడ్పీకోఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్ పాషా మాట్లాడుతూ గ్రామ ప్రజల కోసం నిరంతరం పనిచేసే నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడ్వకేట్ దర్గనం రామకృష్ణ, ఇనుగుర్తి సుధాకర్, లెక్చరర్ బానోత్ రత్నిరాం, ఆంగోతు చందులాల్, మంద శశికుమార్, భూక్య వీరన్న, పొన్నాల యుగంధర్, గ్రామపంచాయతీ కార్యదర్శి షకీల్‌అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## మద్దులపల్లి సర్పంచ్, ఉప సర్పంచ్‌కు ఘన సన్మానం

కామేపల్లి, జనవరి 30 ప్రభాతవార్త : కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ పులసం జయమ్మ, ఉప సర్పంచ్ అంబటి శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులను మంగళవారం ఘనంగా సన్మానించారు.ఐదు సంవత్సరాల పదవీకాలం ముగియడంతో వారిని పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు శాలువా కప్పి పూలమాలలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు.విజయవంతంగా పదవీ కాలాన్ని పూర్తి చేసిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామ మోహన్‌రెడ్డి, గుగులోత్ గబ్బు నాయక్, కార్యదర్శి రవి, సిబ్బంది, యువజనులు తదితరులు పాల్గొన్నారు.




## స్టాఫ్‌నర్సు ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కొనకంచి రత్నకుమారి





బోనకల్, జనవరి 30, ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత రెండు రోజుల క్రితం ప్రకటించిన స్టాఫ్‌నర్సు ఫలితాల్లో మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన కొనకంచి రత్నకుమారి రాష్ట్రస్థాయిలో 67వ ర్యాంకు సాధించింది. భద్రాద్రి జోన్ పరిధిలో మొదటి స్థానంలో నిలిచింది. అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం గత డిసెంబర్‌లో నోటిఫికేషన్ విడుదల చేసి 2023 ఆగస్టులో స్టాఫ్‌నర్సు పోస్టులకు పరీక్ష నిర్వహించింది. ఈ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 40వేల మంది హాజరయ్యారు. అనంతరం ఎలక్షన్ కోడ్ రావడంతో పోస్టింగ్ ఇవ్వడం నిలిచిపోయింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ఫలితాలను విడుదల చేసి అభ్యర్థుల జాబితా ప్రకటించింది. రత్నకుమారి గత ఏడు సంవత్సరాలుగా మహబూబాబాద్ జిల్లా ఏరియా ఆస్పత్రిలో కాంట్రాక్ట్ పద్ధతిలో స్టాఫ్‌నర్సుగా విధులు నిర్వహిస్తోంది. ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో నిలిచిన ఆమెను మండలంలో పలువురు ప్రశంసించారు.

## దారెల్లి రాజేశ్వరికి 107వ ర్యాంకు

స్టాఫ్‌నర్సు ఫలితాల్లో మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన దారెల్లి నాగేశ్వరరావు కుమారెనత దారెల్లి రాజేశ్వరి రాష్ట్రస్థాయిలో 107వ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా వీరిని ఉద్దేశించి సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకుని గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామం తరుపున, వారి తరుపున వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆవుకు రెండు కోడెదూడల జననం

బోనకల్, జనవరి 30, ప్రభాతవార్త ఆళ్లపాడు గ్రామానికి చెందిన రైతు మలాది వెంకటేశ్వరరావుకు చెందిన ఆవుకు మంగళవారం రెండు కోడెదూడలకు జన్మనిచ్చింది. సహజంగా ఒక దూడకు జన్మనిస్తుంటాయి. కాని అరుదుగా రెండు దూడలకు జన్మనివ్వడంతో ఆ రైతు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## టీఎస్‌యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

ఎర్రుపాలెం,జనవరి 30, ప్రభాతవార్త : ఎర్రుపాలెం మండలంలో జరిగిన మండల మహాసభలో




టీఎస్‌యుటీఎఫన నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టీఎస్‌యుటీఎఫన నూతన కమిటీ వివరాలు...అధ్యక్షులు బండారు నాగరాజు, ప్రధాన కార్యదర్శి అనుమోలు కోటేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షురాలు రత్నమ్మ, కోశాధికారి లంక నాగేశ్వరరావు, కార్యదర్శులు నీలం అజయ్‌కుమార్, డి మహేంద్రకుమార్, వెంకటకృష్ణ, కృష్ణవేణి, సైదారావు, ప్రత్యేక ఆహ్వానితులు బండారుపల్లి రాజారావు, ఎం నాగేశ్వరరావు ఎసి వెంకమ్మలను మండల మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.




## రైతుల శ్రేయస్సే ధ్యేయంగా విధులు నిర్వహిస్తా: కొత్వాల

పాల్వంచ, జనవరి 30 - ప్రభాతవార్త:



రైతుల శ్రేయస్సే ధ్యేయంగా నిత్యం విధులు నిర్వర్తిస్తానని ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ కో ఆపరేటీవ్ అద్యక్షులుగా ఉన్న కొత్వాల డీసీఎంఎస్ చైర్మన్‌గా ఎన్నికవడాన్ని హర్షిస్తూ సొసైటీ పాలకవర్గం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూఉ... గత 18 సంవత్సరాలుగా సొసైటీ అధ్యక్షుడిగా నిత్యం రైతులకు అందుబాటులో ఉంటున్నానన్నారు. పాల్వంచ సొసైటీని తెలంగాణ రాష్ట్రంలోనే ద్వితీయ ఉత్తమ సొసైటీగా తీర్చిదిద్దానన్నారు. ఉత్తమ సొసైటీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యానన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి కనకేష్, డీసీసీబీ మేనేజర్ స్వప్న, సూపర్‌వైజర్ వనమా సురేష్‌కుమార్, డైరెక్టర్లు బుడగం రాంమోహన్‌రావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, సామా జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్, ఎస్పీలను కలిసిన నూతన డీసీఎంఎస్ చైర్మన్

పాల్వంచ, జనవరి 30 - ప్రభాతవార్త:



ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కేంద్ర మార్కెటింగ్ సొసైటీకి నూతనంగా చైర్మన్‌గా ఎన్నికైన కొత్వాల శ్రీనివాసరావు మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల, ఎస్పీ రోహిత్‌రాజులను మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా డీసీఎంఎస్ చైర్మన్‌గా ఎన్నికైనందుకు వారు కొత్వాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఎర్రంశెట్టి ముత్తయ్య, పులి సత్యనారాయణ, దారా చిరంజీవి, బరిపటి ప్రసాద్, బరిపటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చారి కుటుంబానికి యూత్ కాంగ్రెస్ పరామర్శ

ములకలపల్లి, జనవరి 30 ప్రభాతవార్త :

మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో మూడు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతిచెందిన మెకానిక్ చారి కుటుంబాన్ని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోరంపల్లి చెన్నారావు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా చారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులకు సంతాపం, సానుభూతి తెలిపారు. చారి కుటుంబానికి కాంగ్రెస్ అండగా ఉంటుందని, ఎమ్మెల్యే జారె అందుబాటులో లేనందున మరోమారు ఆయనతో పాటు పరామర్శకు వస్తానని తెలిపారు. కుంజా వెంకట్, మడకం శ్రీను, మడకం నర్సింహారావు, సున్నం రాజు, బత్తుల బాబు, వగ్గెల సందీప్, మడకం రవి, కొంద్రు సాయి, కూరం సతీష్, కూరం జయంత్, సీనియర్ నాయకులు కొప్పుల రాంబాబు పాల్గొన్నారు.



## ఎస్పీని సత్కరించిన రెడ్డి సంఘం నాయకులు

కొత్తగూడెం, జనవరి 30 - ప్రభాతవార్త:



జిల్లాలోని లక్ష్మీదేవిపల్లికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ ఎన్‌వీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు మంగళవారం ఎస్పీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. గతంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పనిచేసిన కాలంలో చేసిన సేవలను గుర్తిచేసి కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఎండీ డాక్టర్ నవీన్‌కుమార్‌రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు.

## నిజాలను నిర్భయంగా రాస్తున్న ఏకైక పత్రిక 'వార్త'

**- నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కనకేష్ పటేల్**

పాల్వంచ, జనవరి 30 - ప్రభాతవార్త:



నిజాలను వెలికితీసి నిర్భయంగా బహిర్గతం చేస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా 'వార్త' తెలుగు దినపత్రిక పనిచేస్తుందని పాల్వంచ సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్ పటేల్ అన్నారు. 2024 నూతన సంవత్సరం సందర్భంగా వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో వార్తా పత్రికకు తిరుగులేదని అన్నారు. వార్తా పత్రికలో వస్తున్న కథనాలు బాగున్నాయని, సామాన్య ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తెస్తూ వాటి పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా వార్తా పత్రిక యాజమాన్యానికి, విలేఖరులకు వారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింత నాగరాజు, రవి, వార్తా జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, రఘు, సయ్యద్ వలీ, దేవంత్ నారాయణలు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు టీషర్టులు అందజేసిన చేతుల బ్రదర్స్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :




బూర్గంపహాడ్ మండల మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన క్రీడాకారులకు చేతుల బ్రదర్స్ ఆధ్వర్యంలో మంగళవారం చేతుల ఆనంద్ యాదవ్ చేతులమీదుగా టీ షర్టులను అందజేశారు. స్థానిక అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో బంజర్ ప్రీమియర్ లీగ్ 2024 క్రికెట్ టోర్నమెంట్ జరుగుతుంది. ఈ టోర్నమెంట్‌లో భాగంగా చేతుల బ్రదర్స్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ టీషర్ట్ అందజేశామని, యువత చెడు వ్యసనాలకు గురికాకుండా క్రీడలు పట్ల ఎక్కువ శ్రద్ధ వహించి భవిష్యత్తులో ఉన్నత క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు దేహదారుడ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో చేతుల ఆందన్‌యాదవ్, చేతుల చిన్న వీర్రాజు యాదవ్, చేతుల వలరాజుయాదవ్, చేతుల శ్రీనివాస్‌యాదవ్, సచిన్, ద్రావిడ్, సాకేత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసరెడ్డిని పరామర్శించిన బట్టా విజయ్‌గాంధీ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::



మణుగూరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సామా శ్రీనివాసరెడ్డి కాలుకు ఇటీవల శస్త్ర చికిత్స జరిగిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్‌గాంధీ ఆత్మీయంగా కలిసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య పరిస్థితిపై పలు సలహాలు ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**ఇ.బయ్యారం సిఐ శివప్రసాద్**

పినపాక, జనవరి 30, ప్రభాతవార్త



ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని ఏడూళ్ల బయ్యారం సిఐ కె.శివప్రసాద్ తెలిపారు. రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా ఆటో డ్రైవర్లతో సమావేశంలో ఏడూళ్ల బయ్యారం సిఐ శివప్రసాద్, ఎస్ఐ వెంకటప్పయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాపిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుకోరాదన్నారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. నిషేధిత వస్తువులు రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమానస్పద వ్యక్తులు కనపడినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఎస్ఐ వెంకటప్పయ్య మాట్లాడుతూ డ్రైవర్లు ప్రతి ఒక్కరూ విధి నిర్వహణలో యూనిఫాం ధరించాలని, ఆటో టాప్‌పై పోలీసులు ఇచ్చిన నెంబర్లు ఉండాలని, మహిళా ప్రయాణీకుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. అనంతరం సిఐ శివప్రసాద్, ఎస్ఐ వెంకటప్పయ్యలు ఆటో డ్రైవర్ యూనియన్ బాధ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పినపాక, కరకగూడెం, జానంపేట ప్రాంతాలకు చెందిన ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## నర్సరీల నిర్వహణపై చొరవ చూపాలి

**ఎంపిడిఓ చంద్రశేఖర్**

పినపాక, జనవరి 30, ప్రభాతవార్త

మండల పరిధిలోని గ్రామ పంచాయతీలో నర్సరీలపై ప్రత్యేక చొరవ చూపాలని ఎంపిడిఓ చంద్రశేఖర్ కార్యదర్శులను ఆదేశించారు. ఈ సందర్భంగా మండలంలోని టి.కొత్తగూడెం,దుగినేపల్లి, చెగర్శల, జానంపేట గ్రామాల్లోని నర్సరీలను స్థానిక కార్యదర్శులతో కలిసి సందర్శించి నర్సీల్లో పెంచే మొక్కల నిర్వహణను పరిశీలించారు. నర్సరీల్లో కలుపు, పిచ్చి మొక్కలు పెరిగితే వెంటనే తొలగించాలన్నారు. మొక్కలకు గాలి తగిలేలా ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామానికి కేటాయించిన మొక్కల లక్ష్యం ప్రకారం పెంచాలని ఆదేశించారు. విత్తనాలను కొనుగోలు చేసి పూర్తిస్థాయిలో నర్సరీలో నాటాలన్నారు. కార్యక్రమంలో ఎపిఓ వీరభద్ర స్వామి, కార్యదర్శులు అనూష, నాగిణి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## పదవీ విరమణ పొందిన క్లరికల్ స్టాఫ్‌కు సన్మానం

కొత్తగూడెం, జనవరి 30 - ప్రభాతవార్త:



పదవీ విరమణ పొందిన, పొందుతున్న క్లరికల్ స్టాఫ్‌కు , సెక్రటేరియల్ స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెచ్‌ఆర్‌డీ కాన్ఫరెన్స్ హాల్‌లో సన్మానించారు. పదవీ విరమణ పొందిన క్లర్క్‌లు అజీల్, రాబిన్‌సన్, లక్ష్మీనారాయణ, రమేష్, మురళీ, రాజేశ్వర్, బీడీలను శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాంసింగ్, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, రాజేశ్వరరావు, జయరాజు, వెంకటేశ్వర్లు, గణేష్, రాజలింగు, అశోక్ పాల్గొన్నారు.

## ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడికి సన్మానం

కొత్తగూడెం, జనవరి 30 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన ఎండీ రజాక్‌ను పీవీకే5 గని కార్మికులు ఘనంగా సన్మానించారు. ఐఎన్‌టీయూసీ నాయకుడు చిలక రాజయ్య ఆధ్వర్యంలో శాలువ కప్పి సత్కరించారు. పుష్పగుచ్ఛాలు అందించారు. స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో సకినాల సమ్మయ్య, నటరాజ్, వల్లాల సాంబమూర్తి, సారయ్య, సబ్బాని సంపత్, రాంమోహన్‌రావు, కొమ్ము సాంబయ్య, శ్రీనివాస్, రామస్వామి, శంకర్, సవీర్, వేణుగోపాల్, రాజకుమార్, నాగరాజు, రమేష్, సమ్మయ్య, సందీప్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి

జూలూరుపాడు, జనవరి 30 - ప్రభాతవార్త:



జూలూరుపాడు మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ఉడత వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక ఉన్నత పాఠశాలలో గాంధీజి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల విజయభాస్కర్, మహంకాళి గోపాలకృష్ణ, ఉడత వేణుగోపాలరావు, కొదుమూరి కోటేశ్వరరావు, వందనపు కమలాకర్‌రావు, పెండ్యాల సత్యనారాయణ, పెండ్యాల నగేష్, హెచ్‌ఎం లక్ష్మీనరసయ్య, రామిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## కేటీపీఎస్‌లో మౌనం పాటించిన అధికారులు

పాల్వంచ, జనవరి 30 - ప్రభాతవార్త:



భారత స్వతంత్ర్య సంగ్రామంలో అమర వీరుల సంస్మరణలో కేటీపీఎస్ 5,6 దశలలో సీఈతో పాటు అధికారులు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సీఈ ప్రభాకర్‌రావు ఆదేశానుసారం ఉదయం 11 గంటల నుంచి 11.02 గంటల వరకు కేటీపీఎస్ 5,6 దశల ఉద్యోగులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. దేశంకోసం వారు చేసిన త్యాగాలను ఒకసారి స్మరించుకున్నారు.

## రైతుబంధు, రుణమాఫీ ఇచ్చి రైతులను ఆదుకోవాలి: చిలుకూరి



జూలూరుపాడు, జనవరి 30 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రైతుబంధు, రుణమాఫీ ఇచ్చి రైతులను ఆదుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ అన్నారు. జూలూరుపాడులో మంగళవారం జరిగిన బీజేపీ మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డిసెంబర్ 9న రైతులకు బ్యాంకులో వ్యవసాయ రుణాలు రెండు లక్షల వరకు మాఫీ చేస్తామని, రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చిన నూతన ప్రభుత్వం రెండు నెలలు కావస్తున్నా నేటికీ అమలు చేయకపోవడం శోచనయీమని అన్నారు. అప్లికేషన్లలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రూ.4 వేలు ఆప్షన్ లేదని, అయినా ఆరు గ్యారెంటీ పథకాల అమలు కోసం ధరఖాస్తు చేసుకున్న వారు అవి వస్తాయో లేదో అన్న అయోమయంలో పడ్డారని అన్నారు. వెంటనే రైతుబంధు, రుణమాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నున్నా రమేష్, మాదినేని సతీష్, భూక్యా శ్రీను, సిరిపురపు ప్రసాద్, భూక్యా రాజేష్, పుల్లారావు, గోపాలరావు, నర్వనేని కృష్ణ, వందన సుబ్బు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ వర్ధంతి

చంద్రుగొండ, జనవరి 30 - ప్రభాతవార్త:



మహాత్మాగాంధీ ఆశయాలను కొనసాగిద్దామని మండల ఆర్యవైశ్య అధ్యక్షుడు పసుమర్తి శేషగిరిరావు పిలుపునిచ్చారు. మంగళవారం ఆర్యవైశ్య సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లోని గాంధీజి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శాంతియుత మార్గంలో దేశానికి ఆయన స్వాతంత్ర్యం తీసుకొచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొదుమూరి జనార్ధన్‌రావు, దూపుకుంట్ల రామారావు, సంకా శంకర్, కృపాకర్,ల గడపాటి రంగారావు, కృష్ణారావు, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## భారత్‌జోడో న్యాయ యాత్రకు సంఘీభావంగా కొత్తగూడెంలో ర్యాలీ

కొత్తగూడెం, జనవరి 30 - ప్రభాతవార్త:

భారత్‌జోడో న్యాయ యాత్రకు సంఘీభావంగా జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కొత్తగూడెం సూపర్‌బజార్ సెంటర్‌లో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఆయనకు నివాళులర్పించి ర్యాలీని ప్రారంభించారు. మనందరం రాహుల్‌గాంధీ ఈ దేశం మనది ఈ దేశ ప్రజల క్షేమం మనది కాబట్టి వారి సమస్యలు తెలుసుకోవడానికి భారత్‌జోడో న్యాయయాత్ర చేపట్టారు అందుకు సంఘీభావంగా ఈ ర్యాలీ చేశామని, ఇందులో పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింగోలు శ్రీలక్ష్మీ, బోడ దివ్య, పందాల సరిత, కమలమ్మ, నాగమణి, కల్యాణి, దారా సావిత్రి, సుశీలగుర్రం, కృష్ణవేణి, సౌజన్య, రాజేశ్వరి, ఏసు మణి, పద్మశ్రీ, సమ్మక్క, కొమరం మహాలక్ష్మీ, శిరీష, హైమ, అనీత, జయసుధ తదితరులు పాల్గొన్నారు.






## మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో గాంధీజి వర్ధంతి

చుంచుపల్లి, జనవరి 30 - ప్రభాతవార్త:



విద్యానగర్ కాలనీలోని రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తూము చౌదరి, నాగ సీతారాములు, పెద్దబాబు, భాగం మోహన్‌రావు, చీకటి కార్తీక్, సుందర్‌లాల్ కోరి, పాల సత్యనారాయణరెడ్డి, బాలప్రసాద్, ఆయుబ్‌ఖాన్, గౌస్, పూనెం శ్రీను, ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొన్నారు.

## నూతన దివ్యాంగుల చట్టం ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలి


కొత్తగూడెం, జనవరి 30 - ప్రభాతవార్త:



నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో దివ్యాంగులకు అన్ని శాఖల్లో నూతన దివ్యాంగుల చట్టం ప్రకారం ప్రభుత్వం ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పెంచాలని, ఈ విషయాన్ని సీఎం, డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లాలని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ కోరారు. ఈ మేరకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌ను కలిసి వినతి పత్రం అందించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు.

## సర్పంచ్‌లకు ఘన సన్మానం

ములకలపల్లి, జనవరి 30 ప్రభాతవార్త :



పంచాయతీ సర్పంచ్‌లు ఐదేళ్ల పాలన ఫిబ్రవరి 1తో ముగియనుండటంతో మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మట్ల నాగమణి అధ్యక్షతన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఎంపీడీవో శ్రీను, ఎంపీవో లక్ష్మయ్య, ఎంపీపీ మట్ల నాగమణిలు శాలువాతో సర్పంచ్‌లను సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచ్‌లు మాట్లాడుతూ ఐదేళ్లలో గత కేసీఆర్ ప్రభుత్వం సహకారంతో అనేక అబివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, అధికారుల సమన్వయంతో పంచాయతీల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించే అవకాశం మాకు వచ్చినందున చాలా సంతోషంగా ఉందన్నారు. అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు అన్నివిధాల సహకరించారన్నారు. అధికారులు మాట్లాడుతూ అన్నివిధాల పంచాయతీల అభివృద్ధికి కృషిచేసిన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**




**కొత్తగూడెం, జనవరి 30 - ప్రభాతవార్త:**

స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను, పోరాటాలను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి అమరుల సంస్మరణార్థం రెండు నిమిషాలు మౌనం పాటించారు. భారతమాత విముక్తి కోసం జరిగిన స్వాతంత్ర్య సంగ్రామంలో ఎందరో ప్రాణాలు త్యాగం చేశారని, దేశ సమూపార్జన కోసం అమరులైన ఆ త్యాగమూర్తుల జ్ఞాపకార్థం జాతిపిత గాంధీ వర్ధంతి జనవరి 30న అమర వీరుల దినోత్సవంగా జరుపుకుంటు న్నామని అన్నారు. స్వాతంత్ర్య సాధనలో మహాత్మాగాంధీ ప్రత్యేక పాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాంబాబు, మధుసూధన్ రాజు, డీఆర్వో రవీంద్రనాథ్, డీసీవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## జంతువుల సంరక్షణ, వాటి మనుగడకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

**- ప్రతీ ఒక్కరిపై బాధ్యత ఉంది: అదనపు కలెక్టర్**

**కొత్తగూడెం, జనవరి 30 - ప్రభాతవార్త:**

జంతువులను సంరక్షిస్తూ వాటి మనుగడకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. మంగళవారం తన ఛాంబర్‌లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మార్కెటింగ్, పంచాయతీరాజ్, విద్యా, సమాచార, పశుసంవర్ధక శాఖలు, జంతుహింస నివారణ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. జనవరి 14వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జీవాల సంరక్షణ, మనుగడపై ప్రజలకు అవగాహన కోసం జంతు సంరక్షణ పక్షోత్స వాలను నిర్వహించినట్లు చెప్పారు. పాఠశాల విద్యార్థులతో ర్యాలీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. పోలీస్, అటవీ, వెటర్నరీ, మార్కెటింగ్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు తనిఖీలు చేపట్టాలని సూచించారు. అనంతరం జంతువుల సంక్షేమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో డీపీఆర్వో శ్రీనివాస్, మార్కెటింగ్ అధికారి ఆలీం, డిప్యూటీ సీఈవో నాగలక్ష్మీ, విద్యా, పంచాయతీ రాజ్, పశుసంవర్ధక శాఖ అధికారులు, కమిటీ సభ్యులు అన్నపూర్ణ గోసంరక్షణ సమితి అధ్యక్షుడు ఆంజనేయశర్మ, చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.



## డిపెండెంట్ ఉద్యోగుల పరిస్థితి ఏంటి..?

**- జూనియర్ అసిస్టెంట్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి**

**కొత్తగూడెం, జనవరి 30 - ప్రభాతవార్త:**

సింగరేణిలో ఎన్నికల కారణంగా నిలిచిపోయిన కారుణ్య నియామకాలు, ఎక్స్ టర్నల్ ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని బీఎస్పీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు. సింగరేణిలో మెడికల్ బోర్డు ద్వారా అన్‌ఫిట్ అయిన కార్మికుల స్థానంలో డిపెండెంట్లకు నియామక పత్రాలు ఇవ్వాలని, అదే విధంగా నియామక పత్రాలు అందజేసి రెండు రోజులు విధులు నిర్వహించిన జూనియర్ అసిస్టెంట్లను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయి, శనిరగవు నిరంజన్‌కుమార్, మాలోత్ వీరు నాయక్, వంగా రవిశంకర్, అల్లకొండ శరత్‌లు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుపై రైతులు దృష్టి పెట్టాలి



**-పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 30 :**

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు మంగళవారం జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమల అధికారి జీనుగు మరియన్న కలిసి ఆయిల్ పామ్ సాగు, మార్కెట్‌లో వాటి డిమాండ్‌పై చర్చించారు. రైతులు ఆయిల్ పామ్ సాగుపై ఎక్కువ దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే పాయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ పామ్ అధికారి ఆకుల బాలకృష్ణ, సముద్రాల విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులను కలిసిన ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు




**కొత్తగూడెం, జనవరి 30 - ప్రభాతవార్త:**

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమశాఖల మంత్రి సీతక్కకు, హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్‌లకు ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్ రాథోడ్‌లు మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాలు అందించారు. ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం డీఎంహెచ్‌వోగా ఉన్న జేవీఎల్ శిరీష గతంలో భద్రాచలం అడిషనల్ డీఎంహెచ్‌వోగా పనిచేసిన సమయంలో ఆమె పాల్పడిన అవినీతి అక్రమాలపై విచారణ చేయించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆమె సివిల్ సర్జన్ స్పెషలిస్టు ఖమ్మం జిల్లా ఎయిడ్స్, లెప్రసీ అధికారిగా పనిచేస్తున్నారని, ఆమె ఉన్నత సామాజిక వర్గానికి చెందినందున ఆమె ఆర్థిక బలం, సొంత సామాజిక వర్గానికి చెందిన రాజకీయ నాయకుల అండ దండ



లతో అడ్డుపెట్టుకొని అప్పటి హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు సహాయ సహకారంతో భారీ స్థాయిలో ముడుపులు చెల్లించి డీఎం హెచ్‌వోగా కొనసాగు తున్నారని ఆరోపించారు. ఈ విషయాలపై విచారణ జరిపించి అర్హులైన వారికి డీఎం హెచ్‌వోగా అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కేశవ్ నాయక్, నందు నాయక్, సురేష్ నాయక్, రాందాస్ నాయ క్, అశోక్ నాయక్, ప్రేమ్ నాయక్, కిషోర్ నాయక్, మోహన్ నాయక్‌లు పాల్గొన్నారు.

## తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**-భద్రాచలం ఎంవీఐ తిరుపతి**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 30 :**

ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించాలని భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ తిరుపతి అన్నారు. ఆయన మంగళవారం మణుగూరులో 35వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనదారులు ఖచ్చితంగా హెల్మెంట్ ధరించాలన్నారు. సీటు బెల్టు పెట్టుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత




నియమాలు పాటిస్తే సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవచ్చన్నారు. ప్రతి వాహనానికి రేడియం స్టిక్కర్స్ ఏర్పాటు చేసుకోవాలని, ఆటో డ్రైవర్లు తన సీటు పక్కన ఎవరిని కూర్చోబెట్టుకోవద్దని కోరారు. వాహన పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా వెంట ఉండాలని సూచించారు. ఈ నెల 15 నుండి వచ్చే నెల 14 వరకు భద్రతా మాసోత్స వాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవాణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎలుగుబంటిని పట్టుకునేందుకు నాలుగు టీములు ఏర్పాటు చేశాం : ఎఫ్‌డీవో

**చంద్రుగొండ, జనవరి 30 - ప్రభాతవార్త:**



చంద్రుగొండ మండలంలో అటవీ ప్రాంతం నుంచి జనావాసంలోకి వచ్చిన ఎలుగుబంటిని పట్టుకునేందుకు నాలుగు టీములను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎఫ్‌డీవో కోటేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం ఎలుగుబంటి దాడి చేసిన సంఘటనపై ఎఫ్‌డీవో కోటేశ్వర్‌రావు మండల స్థాయి అధికారులతో మాట్లాడారు. దారి తప్పి అటవీ ప్రాంతం నుంచి బయటకు వచ్చిన ఎలుగుబంటి విషయంలో ప్రజలు నాలుగైదు రోజులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సాయంత్రం ఐదు గంటల తర్వాత ప్రజలు ఒంటరిగా పంట పొలాలకు వెళ్లవద్దని, కనీసం ఐదుగురు వ్యక్తులు గుంపులుగా కర్రలు పట్టుకొని వెళ్లాలన్నారు. తెల్లవారు జామున పొగమంచు కురుస్తుందని, ప్రజలు ఉదయం పది గంటల వరకు పంటపొలాల వద్దకు వెళ్లవద్దన్నారు. ఎలుగుబంటిని చూసి పరిగెత్తినా అది పరిగెడుతుందని, వెల్లు ఎక్కుతుందని అన్నారు. గ్రామశివార్లలో విద్యుత్ లైట్లు, వెలిగేలా చూసుకోవాలన్నారు. విద్యుత్ వెలుగూరు ఉంటే ఎలుగువంటి గ్రామాల్లోకి రాదన్నారు. ఎలుగుబంటిలో గాయపడ్డ వ్యక్తులకు వైద్య ఖరునవల నిమిత్తం తక్షణ సాయం కింద రూ.10 వేలు ఇస్తామన్నారు. అలాగే వారికి వైద్య సహాయం కోసం అటవీశాఖ ద్వారా రూ.లక్ష వరకు వెచ్చిస్తామన్నారు. అటవీ జంతువుల వల్ల వైకల్యం కలిగితే వారికి రూ. లక్ష ఇస్తామన్నారు. అటవీ జంతువుల దాడిలో మృతి చెందితే ఆ కుటుంబానికి రూ.5 లక్షలు పరిహారం అందజేస్తామని, ఎక్కడైనా ఎలుగుబంటి కనిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎలుగుబంటి కనిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలని, దాన్ని ఎట్టి పరిస్థితుల్లో చంపవద్దని సూచించారు.




# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సమన్వయంతో పనిచేయాలి





## అధికారులకు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఆదేశాలు

**ఖమ్మం, జనవరి 30, ప్రభాతవార్త ః**

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మంగళవారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో రహదారి భద్రత కార్యక్రమాలపై డిస్ట్రిక్ట్ రోడ్ సెప్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ సునీల్‌దత్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రోడ్డు భద్రతకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. గత సమావేశంలో సూచించిన విషయాలపై కార్యాచరణ గురించి చర్చించారు. క్షేత్ర అధికారులకు ఇంటిగ్రెటెడ్ రోడ్ ఆక్సిడెంట్ డెటా బేస్ పై శిక్షణ ఇవ్వాలన్నారు. కూడళ్ళ విస్తరణ, అభివృద్ధి పనులు చేపట్టాలని ఆయన తెలిపారు. జిల్లాలోని నేషనల్ హైవే పోనూ మిగులు రోడ్ల విస్తరణకు చర్యలు చేపట్టాలన్నారు. కొత్తగా చేపట్టిన హైవే ప్రాజెక్టుల వద్ద హెచ్చరిక బోర్డులు, లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. రోడ్ల కిరువైపులా అక్రమణల తొలగింపు చేయాలన్నారు. నేలకొండపల్లి, తిరుమలాయపాలెం, సత్తుపల్లి, మధిర ప్రభ/త్వ ఆస్పత్రిలలో ఉన్న వైద్యులు, వైద్య సదుపాయాల గురించి పోలీస్, ఇతర శాఖలకు అవగాహన కల్పించి అత్యవసర సమయాల్లో వినియోగించుకొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. స్కూల్, కళాశాల పిల్లలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. సోలార్ బ్లింకర్లు, రోడ్డు భద్రతా సంబంద పనులు పూరనఇత చేయాలన్నారు. బ్లాక్ స్పాట్‌ల వద్ద భద్రతపై చర్యలు చేపట్టాలన్నారు. రోడ్లను ఆక్రమించుకొని ధన్యాం, మిర్చి తదితర పంటలను ఆరబోసుకుటున్నారని, దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కేజ్‌వీల్స్ లతో రోడ్లు ధ్వంసం అవుతున్నట్లు, దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించి కేజ్ వీల్‌తో రోడ్లపై తిరిగే వాహనాలను సీజ్ చేయాలన్నారు. జిల్లా రోడ్ సేఫ్టీ కార్యాచరణ అభివృద్ధి చేయాలన్నారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ మాట్లాడుతూ... జంక్షన్ అభివృద్ధిపై పోలీస్ అధకిఆరులు దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో 2023వ సంవత్సరంలో 773ప్రమాదాలు జరగగా, 249మరణాలు సంభవించాయన్నారు. ప్రమాదం జరగగానే పోలీస్, రవాణా, వైద్య, ఇంజనీరింగ్ శాకల అధికారులు ప్రమాద స్ధలానికి చేరుకుని ప్రమాదాలకు కారణాలపై విచారణ చేయాలన్నారు. మలుపుల వద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. హైవే రహదారుల అభివృద్ధికి నేషనల్ హైవే అధికారులు, ఏసీపీలు జాయింట్ ఇన్సిపెక్షన్ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమీసనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్లు బి సత్యప్రసాద్, డి మధుసూదన్‌నాయక్, ఆర్‌అండ్‌బి ఎస్ఇ కె శ్యామ్‌ప్రసాద్, డిసీహెచ్‌వో డా॥ వెంకటేశ్వర్లు, జిల్లా రవాణాధికారి గౌస్‌పాషా, డీపీవో హరికిషన్, ఏఎస్పీలు గణేష్, బస్వారెడ్డి, టీఎస్ ఆర్టీసీ డిప్యూటీ ఆర్‌ఎం భవాని ప్రసాద్, నేషణల్ హైవే వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఫిబ్రవరి 3న మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం, జనవరి 30, ప్రభాతవార్త ః**

రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఫిబ్రవరి 3న నిర్వహించే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మంగళవారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో మెగా మేళాకు సంబంధించి పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సర్దార్ పటేల్ స్టేడియంలో చేపట్టబోయే మెగా జాబ్ మేళా ఉదయం 10గంటల నుండి ప్రారంభం అవనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 65కి పైగా కంపెనీలు ఈ మెగా జాబ్ మేళాలో భాగస్వామ్యం అవనున్నట్లు 5వేలకు పైగా ఉద్యోగాలకు నియామకం చేసుకోనున్నట్లు నిరుద్యోగ యువతకు ఇది ఒక సువర్ణావకాశమని కలెక్టర్ అన్నారు. 18 నుండి 35సంవత్సరాల వయస్సు కలిగి, 10వ తరగతి, ఇంటర్, బిఎ, బిఎస్సీ, బికాం డిగ్రీ, పీజీ అన్ని విభాగాల, డిప్లొమా అన్ని విభాగాల భీఫార్మా అన్ని విభాగాల, ఎంఫార్మా, హోటల్ మేనేజ్‌మెంట్ అన్ని విబాగాల డ్రైవర్స్, బీఈ, బి.టెక్, ఎంటెక్ అన్ని విభాగాల ఎంబీఏ, ఎంసీఏ, ఎంసీఎస్ అన్ని విభాగాల ఉత్తీర్ణత కలిగిన వారు ఈమెగా జాబ్ మేళాలో పాల్గొనాలని ఆయన అన్నారు. 8886711001, 9642333668నెంబర్లను సంప్రదించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అభివృద్ధి అదికారి సునీల్‌రెడ్డి, జిల్లా ఉపాధికల్పన అధికారి కె శ్రీరామ్, అదనపు పౌరసంబందాల అదికారి వి శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.



## త్రివేణిలో ఘనంగా మహాత్మాగాంధీ వర్ధంతి

**ఖమ్మం విద్యావిభాగం, జనవరి 30, ప్రభాతవార్త**

జాతీయ అమరవీరుల దినోత్సవం మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా త్రివేణి పాఠశాలలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డా॥ గొల్లపూడి వీరేంద్రచౌదరి మాట్లాడుతూ.... దేశం కోసం అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు నిత్యం స్మరించుకోవాలని వారి అడుగుజాడలలో నడవాలని ఆ విధంగా విద్యార్థులు దేశభక్తియుతులైన మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.... భగత్‌సింగ్, చంద్రశేఖర్ అజాద్, అల్లూరి సీతారామరాజు, జమలాపురం కేశవరావు మొదలైన దేశభక్తులు వారు వారి యొక్క జీవితాలను తృణప్రాయంగా దేశం కోసం అర్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, సీఆర్‌వో కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, అశోక్, క్యాంపస్ ఇన్‌చార్జీ చార్లెస్, సందీప్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాలో సాంస్కృతిక విభాగానికి చొరవ



- అభ్యర్థుల గెలుపునకు విశేష కృషి చేశారు
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- పొంగులేటి క్యాంపు ఇన్‌చార్జ్ దయాకర్‌రెడ్డి

**ప్రభాతవార్త, ఖమ్మం, జనవరి 30:**

అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో అభ్యర్థుల గెలుపు కోసం విశేష కృషి చేశారని పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం సాంస్కృతిక విభాగం కళాకారులు సార్వత్రిక ఎన్నికల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపు మేరకు విశేష కృషి చేసినవారందరినీ సమావేశ పరచి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కళాకారులు ప్రభుత్వం పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అభ్యర్థుల విజయం వెనుక కవులు, గాయకులు, రచయితలు సమిష్టిగా పనిచేసారని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున కళారూపాలు ప్రదర్శించి ప్రభుత్వం చేపట్టబోయే పథకాలను ప్రజలకు వివరించడానికి సాంస్కృతిక బృందాన్ని ఏర్పాటు చేయాలని డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్‌ను కూడా కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. వైఎస్సార్ కన్వన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. కమిటీ విభాగం నిర్వాహకులు దయాకర్‌రెడ్డి కి వినతి పత్రం సమర్పించి శాలువాతో సన్మానించారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షుడిగా నంద్యాల నాగేశ్వరరావు, అధ్యక్షులుగా గుడిపల్లి పుల్లారావు, ప్రధాన కార్యదర్శిగా ఆరెంపుల సతీష్, కోశాధికారిగి పెద్దపాక విజయ్, మహిళా అధ్యక్షురాలిగా పత్తిపాటి లక్ష్మీకాంతం, సహాయ కార్యదర్శి గా కాళంగి లలిత, ప్రచార కార్యదర్శి గా భూక్యా రమేష్, ఉపాధ్యక్షులుగా షేక్ ఫక్రూద్దీన్, చేకూరి నాగేశ్వరరావు, కమిటీ సభ్యులుగా పాగి దీపు, గురవయ్య, నరేష్, లక్ష్మణ్, శాంతి, భవాని, శంకర్ పాల్గొన్నారు.

## రెజొనెన్స్ శ్రీనివాసనగర్ విద్యార్థులు కరాటేలో ప్రతిభ




**ఖమ్మం విద్యావిభాగం,జనవరి 30, ప్రభాతవార్త ః**

ఖమ్మం శ్రీనివాసనగర్‌లోని రెజొనెన్స పాఠశాల విద్యార్థులు కరాటేలో ఘనత సాదించారు. గత ఆదివారం హైదరాబాద్‌లోని ఎల్‌బి నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన (తైక్వాండో) కరాటే పోటీలలో రెజొనెన్స్ పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. వీరిలో నేహా ఉజ్వల్ స్పారింగ్‌లో అండర్ 14సంవత్సరాల విభాగంలో ప్రతమ స్దానం దక్కించుకోగా, కటాస్‌లో అప్పారి నేహ ఉజ్వల్, బుడ్డి యశ్వంత్ ద్వితీయ స్దానాన్ని దక్కించుకున్నారు. దీనికి విచ్చేసినటువంటి ముఖ్య అతిథులు హర్ష్, డా॥ సుమన్ తల్వార్, ఛైర్మన్ కె సంపూర్ణం, షహీన్గారు, సి అమర్సింగ్ (టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్) వీరికి బహుమతుల ప్రదానం చేస్తూ పాఠశాల యొక్క ఔన్నత్యాన్ని కూడా ప్రశంసించారు. రెజొనెన్స్ పాఠశాల కరాటే మాస్టర్ ఆరిఫ్ ఆధ్వర్యంలో శిక్షణలో విద్యార్థులు వారి యొక్క ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఆర్వీ నాగేంద్రకుమార్, నీలిమలు విద్యార్థులను అభినందించారు.




# విద్యార్థులు కష్టపడి చదవాలి

-తల్లిదండ్రులకు, కళాశాలకు

కీర్తిప్రతిష్టలు తీసుకురావాలి

-మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల

వార్షికోత్సవంలో ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 30 :*

విద్యార్థులు కష్టపడి చదవాలని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి చదువుకుని తల్లిదండ్రులకు, కళాశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. కళాశాలకు కావాల్సిన మౌళిక వసతులు అన్ని సమకూర్చుతానని అన్నారు. సీసీ రోడ్డు నిర్మాణంతోపాటు తరగతి గదుల్లో కరెంటు వైరింగ్ పనులు చేయిస్తానని, టాయిలెట్స్ ఏర్పాటు చేయిస్తానని అన్నారు. అనంతరం మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకోవాలన్నారు. మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫలితాల సాధనలో జిల్లాలోనే అగ్రస్థానంలో ఉందని కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ యూసఫ్ అన్నారు.



విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందర్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యప్రకాష్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ రమణమూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాత్మునికి ఘన నివాళి


*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 30 :*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో మంగళవారం జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మహాత్మగాంధీ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్ముని ఆశయాలు కొనసాగించాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, ఎంపీటీసీ సభ్యులు గుడిపూడి కోటేశ్వరరావు, పుచ్చకాయల శంకర్, గాండ్ల సురేష్, రహీమ్‌పాషా, వెంకట్రావ్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కోదండరాంను కలిసిన మధుసూదన్‌రెడ్డి

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 30 :*



ప్రత్యేక తెలంగాణ ఉద్యమ నాయకులు, ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 30 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ చేతుల మీదుగా మంగళవారం సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్(1630/1982) మణుగూరు బ్రాంచి న్యూ ఇయర్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం ఈసం కృష్ణయ్య, బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ మేకల ఈశ్వర్, జె.శ్రీనివాస్, రమేష్, భద్రయ్య, పీకా శంకర్, కాసర్ల అనిల్, మందాడి సంజీవరావు, బూర్గుల వెంకటరత్నం, కోట పాల్, సందీప్, వెంకటేశ్వర్లు , జయరాజ్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కొల్లు శ్రీనివాసరెడ్డి 9వ వర్ధంతి

*అశ్వాపురం,జనవరి30,ప్రభాతవార్త.*



సీపీఐ జిల్లా నాయకుడు స్వర్గీయ కొల్లు శ్రీనివాసరెడ్డి 9వ వర్ధంతిని మంగళవారం మొండికుంటలో సీపీఐ నాయకులు ఘనంగా నిర్వహించారు. మొండికుంటలోని సీపీఐ కార్యాలయంవద్ద నిర్మించిన శ్రీనివాసరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలు అర్పించారు.ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు బొల్లోజు అయోధ్య మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు బలమైన ప్రజాపోరాటాలు జరిపి శ్రీనివాసరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గసభ్యులు కమటం వెంకటేశ్వరరావు పినపాక నియోజకవర్గ ఇంచార్జ్ సరెడ్డి పుల్లారెడ్డి మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి మండల కార్యవర్గసభ్యులు కమటం సురేష్ దంతాల జగదీష్ దండి నాగేశ్వరరావు రాజపూడి రాజేష్ ఈనపల్లి పవన్‌సాయి గ్రామపెద్దలు కందాల వెంకటరెడ్డి జాలె రామకృష్ణారెడ్డి కందాల సుధాకర్‌రెడ్డి అంబోజమ్మ కుటుంబసభ్యులు కొల్లు లింగారెడ్డి కొల్లు ఆశాకుమారి చంద్రశేఖర్‌రెడ్డి వికాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి హెల్త్ క్యాంపు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 30 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సేవా సమితి, వైద్య విభాగం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం పినపాక మండలం ఎగ్గడిగూడం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో మెడికల్ సూపరింటెండెంట్ మణి గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విహార్‌చంద్ర, సౌందర్యవతి, కృష్ణవేణి, అంకురాజ్, వెంకటమారేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీజీ వర్ధంతి

*మణుగూరు క్రైమ్, ప్రభాతవార్త, జనవరి 30 :*

మణుగూరు వాసవీ, వాసవీ వనిత క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో మంగలవారం వాసవీ నగర్‌లో మహాత్మగాంధీ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయా క్లబ్‌ల అధ్యక్ష, కార్యదర్శులు మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం స్వచ్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేస రాజేంద్ర ప్రసాద్, మిట్టపల్లి శ్యాం, బొగ్గవరపు అంజలి, తదితరులు పాల్గొన్నారు.

## మూడు గ్రామాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించాలి

-సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 30 :*



మణుగూరు మున్సిపాలిటీలోని మారుమూల గ్రామాలు అన్నారం, కమలాపురం, చిన్నరావిగూడెం గ్రామాలను గ్రామపంచాయతీలుగా మార్చాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు సీపీఎం కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మణుగూరు మున్సిపాలిటీలో మారుమూల గ్రామాల అభివృద్ధి కుంటుపడిపోయిందని కనీసం గ్రామాల ప్రజలకు ఉపాధి హామీ పనులు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మూడు గ్రామాలను పంచాయతీలుగా మార్చాలని కోరారు. ఈ సమావేశంలో రేపాకుల శ్రీనివాస్, నెల్లూరి నాగేశ్వరరావు, కొడిశాల రాములు, సత్రపల్లి సాంబశివరావు, నర్సింహారావు, లెనిన్‌బాబు, ప్రసాద్, లక్ష్మణ్‌రావు, నాగేశ్వరరావు, పద్మ, నాగమణి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో లెప్రసీపై అవగాహన

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 30 :*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ కుష్టి వ్యాధి నిర్మూలనలో భాగంగా సమితిసింగారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో లెప్రసీపై అవగాహన కల్పించారు. తొలుత ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతర ం డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ కుష్టి రహిత సమాజాన్ని సాధిద్దామన్నారు. ఈ నెల 30 నుండి వచ్చే నెల 14 వరకు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సర్పంచ్ బచ్చల భారతి, డాక్టర్ నిశాంత్‌రావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైస్ఎంపీపీపై అవిశ్వాసంకు ఆర్డీఓను కలసిన ఎంపీటీసీలు

*అశ్వాపురం,జనవరి30,ప్రభాతవార్త.*

అశ్వాపురం వైస్ఎంపీపీ కంచగట్ల వీరభద్రంపై అవిశ్వాసంకు మండలంలోని 12మందిలో ఎనిమిదిమంది ఎంపీటీసీలు మంగళవారం భద్రాచలం ఆర్డీఓ మంగీలాల్‌ను కలసి అవిశ్వాస నోటీసు అందజేశారు.నోటీసు అందజేసినవారిలో ఎంపీపీ ముత్తినేని సుజాత తుక్కాని గంగాభవాని కొర్సా చిట్టెమ్మ గాదె జయ కొర్సా ముత్తయ్య ఏనిక రవి కమటం నరేష్ బేతం రామకృష్ణ వున్నారు.ఆర్డీఓ త్వరలో అవిశ్వాసంపై నిర్ణయం తీసుకోనున్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలకు సిద్ధం : ప్రజాపందా





## 21 కుటుంబాలు పార్టీలో చేరిక

*గుండాల, జనవరి 30 ప్రభాతవార్త :*

పాలక ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విదానాలపై ప్రజాపందా చేస్తున్న రాజీలేని పోరాటాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన 21 కుటుంబాలు పార్టీలో చేరడం సంతోషించదగ్గ విషయమని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు గుమ్మడి నర్సయ్య, రాయల చెంద్రశేఖర్, నాయిని రాజులు అన్నారు. మండల పరిధిలోని పోతిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన సుమారు 21 కుటుంబాలకు చెందిన 60 మంది మంగళవారం వారు పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభ మండల కార్యదర్శి కొమరం శాంతయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపందా పార్టీ చేస్తున్న ఉద్యమాలపై ప్రజలు ఆకర్షితులై పార్టీలో చేరడం వర్గ పోరాటాలనిర్మాణ బలోపేతానికి ఉపయోగ పడుతుందని అన్నారు. అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో పేదలు మరింత పేదలుగా ధనవంతులు మరింత ధనవంతులుగా మారుతున్నారని దీనికి కారణం పాలక ప్రభుత్వాలు పెట్టుబడిదారి వ్యవస్థను ప్రోత్సహించడమే దీనికి కారణమన్నారు. నిరుద్యోగం, అణిచివేతతో నిరుపేద, మధ్య తరగతి ప్రజలు అనేక ఇబ్బందులకు గురౌతున్నా పాలక ప్రభుత్వాలు పట్టించుకోక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసారు. మూఢనమ్మకాలు, కుల, మతాలను, ప్రాంతీయ వివక్షతను పాలకులు పెంచి పోషిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. శ్రామిక వర్గం సంఘటితమై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. వర్గ పోరాటాలు నిర్వహించాల్సిన పార్టీలు, శక్తులు, వ్యక్తులు సంఘటితం కావాల్సి అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశవ్యాప్తంగా విప్లవ పార్టీలు కలిసి ఉండాల్సిన అవసరం ఉందని సిపిఐ ఎంఎల్ ప్రజాపందా సిపిఐ ఎంఎల్ ఆర్ఐ, పిసిసి సిపిఐ ఎంఎల్ పార్టీలు విలీనం అవ్వాలని నిర్ణయం జరిగిందని ఖమ్మం జిల్లా కేంద్రంలో మార్చి 3వ తేదీన భారీ బహిరంగ సభను 20 వేల మందితో నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్చి 4, 5 తేదీలలో జాతీయ మహాసభలు 300 మంది ప్రతినిధులతో ఖమ్మం పట్టణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమ విజయవంతానికి ప్రజలు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు డివిజన్ కార్యదర్శి, ఈసం శంకర్, పార్టీ జిల్లా నాయకులు మాచర్ల సత్యం, వాంకుడోత్ అజజయ్, ఆవుల కిరణ్, పాయం వెంకన్న, బొర్ర వెంకన్న, ఆజాద్, యనగంటి గణేశ్, మంగయ్య, రాజు, కృష్ణ, జగన్, సింగన్న, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## మానుకోట పార్లమెంట్ టికెట్ నాకే ఇవ్వాలి

*మహబూబాబాద్,జనవరి30,ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో పార్టీకోసం కష్టపడి ఆహర్నిశలు కృషిచేసిన నాకే మహబూబాబాద్ పార్లమెంట్ టికెట్ కేటాయించాలని మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్ కోరారు. మంగళవారం జిల్లా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డికి హైద్రాబాద్‌లో తన నివాసంలో సంబందిత ధరఖాస్తును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ అసెంబ్లీ టికెట్ ఆశించానని ఆ సమయంలో పార్టీ పెద్దల ఆదేశాల మేరకు పోటీ నుండి విరమించుకున్నానని అన్నారు. తెలంగాణలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం రావడానికి ఎంతో శ్రమించి కష్టపడి పనిచేశానని అన్నారు. అదేవిధంగా మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాలలో పర్యటించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాదించడంలో కీలకభూమిక పోషించానని అన్నారు. అంతేగాకుండా గతంలో కేంద్రమంత్రిగా పనిచేసిన అనుభవం ఉందని, పార్లమెంట్ పరిధిలో ప్రజలతో సత్సంబందాలు ఉన్నాయని అన్నారు. జిల్లాలో అధికంగా గిరిజనులు ఉన్నారని పార్టీ టికెట్ నాకు కేటాయిస్తే భారీ మెజార్టీతో విజయం సాదిస్తానని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌పార్టీ ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గే, పార్టీ అధినేత్రి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీల ఆశీస్సులు తనకు తప్పకుండా ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## దూపదీప నైవేద్య కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక



*మరిపెడ,జనవరి30,ప్రభాతవార్త*

మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘంలో మంగళవారం జిల్లా దూపదీప నైవేద్య సంఘం నూతన జిల్లా కార్యవర్గ కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా కృష్ణమాచార్యులు, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసచారి, రఘురాంశర్మ, ప్రధాన కార్యదర్శిగా లింగోజు వెంకటేశ్వరచారి, గౌరవ సలహాదారులుగా సముద్రాల లక్ష్మినర్సింహచార్యులు, ప్రచార కార్యదర్శిగా సాయికుమార్‌లను ఎన్నుకున్నారు.

## ఘనంగా గాంధీ వర్ధంతి వేడుకలు...

*ఇల్లందు,అర్బన్,జనవరి,ప్రబాతవార్త30:*



జాతీపిత మహత్మాగాంధీ వర్ధంతి వేడుకలను పట్టణంలోని స్టేషన్ బస్తీలో మాజీ వార్డు కౌన్సిలర్ రవీనాయక్ అధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళిలర్పించారు. అనంతరం అయన



మాట్లాడుతూ, దేశ స్వాతంత్రం కోసం శాంతి, అహింస పద్దతిలో గాంధీ చేసిన పోరాటం ప్రపంచానికే అదర్శం అన్నారు. ఈ కార్యమ్రంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, స్థానికులు సూర్యనారయణ, పిచ్చయ్య, ఆంగన్‌వాడీ టీచర్ ఉమాదేవి పాల్గొన్నారు.

## కష్టపడి పనిచేస్తే ఫలితాలు అవే వస్తాయి



*మహబూబాబాద్, జనవరి30,ప్రభాతవార్త*

కష్టపడి పనిచేస్తే ఫలితాలు వాటంతట అవే వస్తాయని మండలంలోని మాధవపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంకా బద్రినారాయణ అన్నారు. మంగళవారం ఉత్తమ ఉద్యోగ అవార్డు గ్రహీత పెనుగొండ ప్రవీణ్‌కుమార్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎమ్మార్పిగా, ఫిజిక్స్ ఉపాద్యాయునిగా మాస్టర్ ట్రైనర్‌గా, ఎఫ్ఎల్ఎన్ స్టేట్ ట్రైనర్‌గా భవిష్యత్తులో రాష్ట్రస్థాయి అవార్డులు తీసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పిఆర్‌టియు అధ్యక్షుడు ఈ.రవీందర్‌రెడ్డి, పాఠశాల ఉపాద్యాయులు స్నేహలత, నాగరాణి, రాజేందర్ పాల్గొన్నారు.




## విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



*ఇల్లందు,అర్బన్,జనవరి,ప్రబాతవార్త30:*

సంస్థలో ఏలాంటి విద్యుత్తు ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలు పాటించాలిని ఎలక్ట్రీకల్ డీఎంఎస్ ఆనంద్వేల్ ఎలక్ట్రీకల్ సిబ్బంది, అధికారులకు సూంచించారు. మంగళవారం ఇల్లందు వైసీఓఏ క్లబ్ నందు నిర్వహించిన విద్యుత భద్రత అవగాహన సదస్సులో అయన పాల్గొని ఎలక్ట్రీషన్స్‌కు విద్యుత్ శాఖలో పనిచేస్తున్న సిబ్బందికి తగు జాగ్రత్తలు తెలియజేశారు. కచ్చితంగ పని సమయంలో రక్షణ కవచాలను వినియోగించాలన్నారు. ఈ సమావేశంలో ఏరియా ఇంజనీర్ నర్సింహరాజు, ఇతర శాఖలకు చెందిన అదికారులు విజయశేఖర్, చిన్నయ్య, శివశంకర్, పూర్ణచందర్, శివప్రసాద్, పవన్‌కుమార్, నాగశేషు, శ్రీనిఎసురావు తదితరులు పాల్గొన్నారు.

## పీడీఎస్‌యు జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని అడ్డుకోవాటాన్ని ఖండించిన విద్యార్థి జేఏసీ

*ఇల్లందు,అర్బన్, జనవరి,ప్రబాతవార్త29:*



భద్రాచలం పట్టణంలో నిర్వహించే పీడీఎస్‌యు జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని పోలీసులు అడ్డుకోవటం సరైంది కాదని పోలీసులు తీరును ఎండకడుతు ఇందుకు నిరసనగ విద్యార్థి జేఏసీ అధ్వర్యంలో మంగళవారం ఆంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భగ జేఏసీనాయకులు మాట్లాడుతూ, విద్యారంగ సమస్యలపై పోరాటం చేసే సంఘాలను అణగతొక్కాలనే ప్రభుత్వం చూసుందని అందులో బాగంగానే ఈ అడ్డగింతలని ఆరోపించారు. జిల్లా పీడీఎస్‌యు కోశాధికారి జిల్లా సమావేశాల కోసం గడిచిన 15 రోజులుగా విస్తృత ప్రచారంచేసుకోవటం జరిగిందని ఏదైన అభ్యంతరం ఉంటే అప్పుడే అడ్డుకోవాల్సి ఉందన్నారు. అలా కాకుండా నేడు సమావవేశం నిర్వహిస్తుంటే అడ్డుకోవం దురుద్దేశ్యమే అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా చుడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యు, నాయకులు సంతోష్, సిద్దు, సాయిరెడ్డి, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజికి నివాళులు అర్పించిన మున్సిపల్ కమిషనర్

*మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,జనవరి30,ప్రభాతవార్త*

మహాత్మగాంధీజి వర్ధంతిని పురస్కరించుకొని మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి మంగళవారం స్థానిక గాంధీపార్కులో గాంధీజి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం అహింసామార్గంలో సత్యమే పరమావధిగా జీవించిన మహనీయుడని, అదేమార్గంలో భారతావనికి స్వాతంత్ర్యం సంపాదించి పెట్టిన మహనీయుడు గాంధీజి అని కొనియాడారు. గాంధీజి చేసిన పోరాటాలు ప్రపంచాన్నంతటిని కదిలించి ఆకర్షించిందని, జాతి సమగ్రతను, ఐక్యతను నిలబెట్టేందుకు గాంధీ అనుసరించిన మార్గం అందరికి ఆదర్శంగా నిలిచిందన్నారు. అనంతరం వాసవిక్లబ్ వారు 12మంది పారిశుద్ధ్య కార్మికులకు బహుకరించిన గిఫ్ట్‌ప్యాక్‌లను, ప్రశంస పత్రాలను వారికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్‌స్పెక్టర్ శ్రీహరి, వాసవిక్లబ్ బాధ్యులు వేమిశెట్టి కృష్ణమూర్తి, సభ్యులు, జవాన్లు శ్రీను, చిరంజీవి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎపిజివిబి మేనేజర్ ను సత్కరించిన బ్యాంకర్లు



*దమ్మపేట రూరల్,జనవరి30 (ప్రభాతవార్త :*
మండల కేంద్రంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ (ఎపిజివిబి) మేనేజర్ రామకృష్ణారెడ్డిని మంగళవారం బ్యాంకు సిబ్బంది శాలువాతో సత్కరించారు. అనంతరం వినియోగదారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ మేనేజర్ వరుణ్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొత్తం 58 బ్రాంచిలు ఉండగా వినియోగదారులకు అత్యుత్తమ సేవలు అందించిన బ్యాంకుగా దమ్మపేట బ్రాంచిని గుర్తించి జిల్లా కలక్టర్ ప్రియాంక ఆల చేత జనవరి 26 భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ మేనేజర్ అవార్డు అందించారు అన్నారు. దానితో పాటుగా ప్రశంసా పత్రాన్ని అందించారు. బ్యాంకులలో వినియోగదారులకు అవసరమైన రైతు అప్పులను ఇవ్వడం, బ్యాంకు ఖాతాలను పెంపొందించడం, డిపాజిట్ల సేకరణ, బ్యాంకు కు వచ్చిన వినియోగదారులతో సత్సంబంధాలను కొనసాగించడం వంటి ప్రజా ఉపయోగ కార్యక్రమాలను చేపట్టడం వలన కలక్టర్ గుర్తించి ఈ అవార్డు అందించడం చాలా సంతోషకరమని అన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ బి. కృష్ణ, క్యాషియర్, బ్యాంకు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## కుష్టువ్యాధి వంశపారంపర్యం కాదు



*దమ్మపేట ఏజెన్సీ, జనవరి 30, (ప్రభాతవార్త:*
కుష్టువ్యాధి వంశపార్యం కాదని, శాపం, పాపం అంతకన్నాకాదని దమ్మపేట పిహెచ్సి వైద్యులు డా.మణిదీప్ అన్నారు. మంగళవారం జాతీయ కుష్టువ్యాధి నిర్మూల కార్యక్రమంలో భాగంగా దమ్మపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డా. మణిదీప్ మాట్లాడుతూ కుష్టువ్యాధి మచ్చలు సహజ చర్మపు రంగుకంటే తక్కువ లేదా రాగి రంగు కలిగి ఉంటాయని, మచ్చపై స్పర్శ ఉండదని, దేహంపై ఏ ప్రదేశంలో నైనా ఈ వ్యాధి రావచ్చన్నారు. నరాలకు వ్యాధి సోకినట్లయితే కాళ్ల లేక చేతులో తిమ్మిర్లు, బలహీనత, స్పర్శ కోల్పోవడం తదితర లక్షణాలు కనిపిస్తాయన్నారు. చర్మంపై ఏ రకమైన మచ్చలు ఉన్నా దగ్గలోగల ఆరోగ్య కార్యకర్తను, లేదా వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ వ్యాధి సోకిన వారు 6 నుండి 12 నెలల కాలం వరకు చికిత్స పొందితే తగ్గిపోతుందన్నారు. కుష్టువ్యాధికి చికిత్స అన్ని ప్రభుత్వకార్యాలయంలలో ఉచితంగా చికిత్స మరియు మందులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ వ్యాధి భయాన్నివీడి చికిత్స పొందాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి సూపర్‌వైజర్ రామారావు, ఎంపిపి సోయం ప్రసాద్, వైస్ ఎంపిపి ధార మల్లిఖార్జునరావు, వార్డు సభ్యులు పగడాల రాంబాబు, చిన్నశెట్టి యుగేంధర్, ఏఎన్ఎంలు , ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు

*దమ్మపేట ఏజెన్సీ, జనవరి 30, (ప్రభాతవార్త:*



జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని వాసవిక్లబ్ గ్రేటర్ దమ్మపేట వాసవి క్లబ్ సభ్యుల, ఆర్యవైశ్య సంఘంల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. మందుగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ధార ప్రసాద్ మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ధార మల్లిఖార్జునరావు, అత్తులూరి సతీష్, భీమవరపు శ్రీనివాసరావు, సాయి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌లకు సన్మానం



*అశ్వారావుపేట రూరల్, జనవరి 30 (ప్రభాతవార్త:*
సర్పంచ్‌ల పదవీ కాలం ముగుస్తున్న నేపధ్యంలో స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో వారికి శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్‌లతో పాటు ఐటీవీల



గణతంత్ర్య వేడుకల నేపధ్యంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్న ఉద్యోగులను కూడా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మండలంలో సర్పంచ్‌ల సేవలు మరువలేనివని అన్నారు. కరోనా వంటి క్లిష్ట సమయంలో కూడా మండల అధికారులతో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారని అన్నారు. అందరి సమన్వయ సహకారాలతో మండలాన్ని, గ్రామాలను అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు. సర్పంచ్‌లకు ప్రభుత్వం మరో ఆరు నెలల పదవీ కాలం పొడిగిస్తే బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, తహశీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఎంపిఓ సీతారామరాజు, వైస్ ఎంపిపి ఫణీంద్ర, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అరుణ్ కుమార్, కోఆప్షన్‌సభ్యుడు పాషా, ఎంపిటిసిలు, పార్టీల నాయకులు, పంచాయతీల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో మహాత్మగాంధీ 76వ వర్థంతి వేడుక



*అశ్వారావుపేట రూరల్, జనవరి 30 (ప్రభాతవార్త*
అశ్వారావుపేట మండల వ్యాప్తంగా జాతిపిత మహాత్మ గాంధీ 76వ వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ నేపధ్యంలో పట్టణ పరిధిలోని గాంధీబొమ్మ సెంటర్‌లో గాంధీవిగ్రహానికి ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్‌ల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి



నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్ముని చేసిన సేవలు మరువలేని వని శాంతియుతమార్గంలో స్వాతంత్ర్య పోరాటం చేశారని అన్నారు. దేశం మొత్తం ఆయన వెనుక నిలిచిందన్నారు. అదే విధంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో మహాత్మగాంధీకి నివాళి అర్పించారు. అనంతరం దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల సేవలను గుర్తు చేసుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమాలలో ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఎంపిఓ సీతారామరాజు, యుడిసి కుమారి, ఐడిసి శ్రీనివాసరావు, టైపిస్ట్ ప్రసాద్,వాసవిక్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు శిమకుర్తి శ్రీనివాసరావు, కొణిజర్ల ఉమామహేశ్వరరావు, జల్లిపల్లి దేవరాజ్, ముత్తా సుమాకర్, శేఖర్, బాలకృష్ణ, భోగవల్లి రాంబాబు, జల్లిపల్లి లోక్‌నాద్ గుప్త, తదితరులు పాల్గొన్నారు.




## మహాత్ముని సేవలు మరువలేనివి



*దమ్మపేట, జనవరి 30 (ప్రభాతవార్త*
జాతిపిత మహాత్మగాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని పలువురు వక్తలు పేర్కొన్నారు. మహాత్మగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం దమ్మపేట మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. దమ్మపేటలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గాంధీబొమ్మ సెంటర్‌లో మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ క్రమంలో బాపూజీ శాంతియుత మార్గంలో చేసిన ఉద్యమాలను, కార్యక్రమాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ అధ్యక్షులు అత్తులూరి సతీష్, దారా మల్లిఖార్జునరావు, దారా శ్రీను, శేఖర్, పలువురు ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి



*దమ్మపేట, జనవరి 30 (ప్రభాతవార్త:*
అంగన్‌వాడీ టీచర్‌లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సిటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌లకు సమ్మె నోటీస్ అందజేశారు. అనంతరం అర్జున్ మాట్లాడుతూ ఐసిడిఎస్‌కు కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించి టీచర్‌లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. ఈ క్రమంలో పలు డిమాండ్‌లపై ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూరమ్మ, జయ, జ్యోతి, విజయలక్ష్మి, శాంతి, కృష్ణవేణి, కృప, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలను దర్శించుకున్న ఎమ్మెల్యే జారె



*దమ్మపేట, జనవరి 30 (ప్రభాతవార్త:*
అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ మంగళవారం ప్రముఖ దైవ క్షేత్రాలను దర్శించుకున్నారు. సమీప ఆంధ్రాలో గల ద్వారకాతిరుమల వెంకటేశ్వర స్వామిని, గురవాయిగూడెం శ్రీ మద్ది ఆంజనేయ స్వామి దేవాలయాలను జారె ఆదినారాయణ సందర్శించి స్వామివార్లకు పూజలు చేశారు. కాగా ఆయా దేవస్థాన కమిటి అధ్యక్షులు జారెకు స్వాగతం పలికి పురోహితుల చేత వేద ఆశీర్వాదాలు జరిపించారు. ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం

వైరా,జనవరి30,(ప్రభాతవార్త): విద్యార్థుల సమయాన్ని సద్వినియోగం చేసుకొని చక్కగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని మాజీ జిల్లా పరిషత్ ప్రాథమిక సభ్యురాలు బొర్రా ఉమాదేవి అన్నారు. మంగళవారం ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో జరిగిన అల్పాహార కార్యక్రమం ప్రారంభోత్సవంలో పాల్గొని విద్యార్థులకు తమ కుటుంబం ద్వారా విద్యాభివృద్ధికి ఎంతటి సహకారంనైనా అందిస్తామని తెలుపుతూ పదో తరగతి విద్యార్థులకు పనుల్లో ఎగ్జామ్ పూర్తయ్యే వరకు అయ్యే ఖర్చుకు రూ.16వేలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవ్‌కు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో అందించారు. రానున్న కాలంలో ఇలాంటి



సహకారాన్ని కొనసాగించాలని అల్పాహారంకు అయ్యే ఖర్చులు అందించిన పాఠశాల టీచర్‌లు ప్రధానోపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు. వైరాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఒక రూపుదిద్దుకోవడానికి 1970-1980 దశ కాలంలో ఆనాటి గ్రామ పెద్దలు వైరా మండల పరిషత్ తొలి అధ్యక్షులు బొర్రా భద్రయ్య ముఖ్య కారకులు అని, గతంలో సర్పంచ్‌గా పనిచేసిన బొర్రా వెంకటేశ్వర్లు, పద్మావతిలు కూడా వైరాలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో అభివృద్ధిలో అధికార యంత్రాంగాన్ని వ్యక్తిగతంగానో పాల్పంచుకొని ఉన్నారని, ఈ కుటుంబానికి చెందిన రాజశేఖర్, ఉమాదేవి కూడా ఇదే బాటలో నడవడం విద్యపై వారికి ఉన్నత అభిలాష తెలియజేసిందని ఉపాధ్యాయులు దొడ్డా వరప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ మాధవరావు, చంద్రశేఖర్, రామకృష్ణ, రఫీ, నర్సింహారావు, తులసి, సీతారామారావు, భాస్కర్‌రావు, రోజా, మేరీ, నేలవేణి, కవిత, అనితాదేవి, పద్మావతి పాల్గొన్నారు.




## నిర్మలను పరామర్శించిన రాములునాయక్

కారేపల్లి, జనవరి 30, (ప్రభాతవార్త): మాజీ శాసన సభ్యులు లావుడ్యా రాములు నాయక్ మంగళవారం కారేపల్లిలో పర్యటించారు. మండల పరిధిలోని గుంపెల్లగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బానోతు వీరన్న (చక్రం) కుమార్తెలు పూజిత, సోనిల చెవులు కుట్టించే వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తన తమ్ముడు అశోక్‌కుమార్ కుమారుడు ఆయాన్స్ నాయక్ జన్మదిన వేడుకలు పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు. అనంతరం కారేపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు పప్పుల రాములు నాయక్ పర్యటనతో పులువరు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా మండల పత్రిక మిత్రులతో కలిసి ముచ్చటించారు. మాజీ ఎమ్మెల్యే వెంట మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, ఎంపీపీ మాలోత్ శకుంతల, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ముత్యాల సత్యనారాయణ, అజ్మీర వీరన్న, కో ఆప్షన్ ఎండి హనీఫ్, సర్పంచ్‌లు మాలోత్ కిషోర్, బానోత్ కుమార్, సొసైటీ డరెక్టర్లు మర్సకట్ల రోశయ్య, దేగల ఉపేందర్, యువజన నాయకులు భూక్యా రాంకిషోర్, బానోత్ కోటి, గుగులోత్ హరు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యమే సమాజాభివృద్ధికి మెట్లు: ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

కొణిజర్ల,జనవరి30,(ప్రభాతవార్త): వైరా నియోజకవరగ శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ మండల పరిధిలో తుమ్మలపల్లి, తీగలబంజర గ్రామాల్లో నూతనంగా నిర్మించిన పల్లెదవాఖానాలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ మెరుగైన సమాజంగా అభివృద్ధి చెందడానికి ప్రజారోగ్యమే తొలి మెట్టు అని, అందుకు ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్ద పీఠ వేస్తుందని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించి ప్రతి గ్రామానికి వైద్యసేవలు అందుబాటులోకి రావాలని, పల్లె దవాఖానాలను సక్రమంగా



వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గోసు మధు, ఎంపిడివో కె.మహాలక్ష్మి, తుమ్మలపల్లి సర్పంచ్ రేణుక, కాంగ్రెజ్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సౌజన్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే



నారాయణరావు, కాంగ్రెస్ నాయకులు కోసూరి శ్రీనివాసరావు, సూరంపల్లి రామారావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నిర్దిష్ట లక్ష్య చేదనే విద్యార్థుల లక్ష్యం



కారేపల్లి,జనవరి 30, (ప్రభాతవార్త): విద్యార్థులు తమ భవిష్యత్తును నిర్దేశించే క్రమంలో నిర్దిష్ట లక్ష్యాలను ఎంచుకుని వాటికి అనుగుణంగా నడుచుకున్నప్పుడే వారి భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని కారేపల్లి ఎస్సై పి రామారావు మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కస్తూరి ఫౌండేషన్ సహకారంతో 60మంది విద్యార్థిని, విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను ఎస్సై పి రామారావు చేతుల మాదుగా అందజేశారు. అనంతరం ఎస్సై పి రామారావు మాట్లాడుతూ.... 10వ తరగతి పరీక్షల దృష్ట్యా విద్యార్థినీ, విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేసిన కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి చరణ్‌కు అభినందనలు తెలుపుతూ.... గత సంవత్సరం కూడా కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు స్టడీ మెటీరియల్ అందజేయగా ఈ సంవత్సరం కూడా అదే రీతిలో మెటీరియల్ అందజేశారని వారి సహకారం ఎల్లప్పుడూ ఉండాలన్నారు. మిగతా పాఠశాలలో కూడా ఈ మెటీరియల్ అందజేస్తామని ఎస్సై పి రామారావు తెలిపారు. విద్యార్థులు 10తరగతి పరీక్షల్లో రాణించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు సంపాదించవచ్చని అన్నారు. ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం లక్ష్యాలను చేదించినప్పుడే విద్యార్థుల జీవితం పరిపూర్ణమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సమష్టి కృషితో పంచాయితీల అభివృద్ధి సాధిద్దాం

### ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం: రాందాస్‌నాయక్

కారేపలి, జనవరి 30, (ప్రభాతవార్త): గ్రామ పంచాయితీల అభివృద్ధి కోసం రాజకీయాలకతీతంగా సమిష్టి కృషితో పని చెద్దామని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మంగళవారం పేర్కొన్నారు. సింగరేణి మండల పరిధిలోని వెంకటయ్య తండా గ్రామపంచాయితీలో అంగన్వాడీ కేంద్రాన్ని రూ. 13లక్షలతో నిర్మాణం పూర్తి చేయగా బజ్జతండా గ్రామ పంచాయితీ కార్యాలయం రూ. 20లక్షల వ్యయంతో నూతన భవనాలను నిర్మాణం పూర్తి చేసుకోగా వైరా ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. పంచాయితీలలో ప్రధాన సమస్యలను సమన్వయంతో పరిష్కరించే దిశగా పనిచేస్తున్నామన్నారు. పంచాయితీ కార్యాలయాల నిర్మాణాలకు స్థలాలను దానంగా ఇచ్చిన వ్యక్తులు చిరకాలం ప్రజల మదిలో ఉంటారన్నారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 6గ్యారంటీలను 100రోజుల్లో



ప్రారంభిస్తామని తెలిపారు. ఇప్పటికే 2గ్యారంటీలు అమలువుతున్నాయని మరో 2ఫిబ్రవరి నెలలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమమే ప్రధాన ఏజెండాగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్యతండా గ్రామ సర్పంచ్ బానోత్ బూలి దేవల నాయక్, బజ్జతండా గ్రామ సర్పంచ్ బానోతు సంధ్య రాందాస్ నాయక్, పాత కమలాపురం గ్రామ సర్పంచ్ పద్మ, మంగ్యా నాయక్, ఎంపీడీవో చంద్రశేఖర్, సీడీపీవో దయామణి, సూపర్‌వైజర్ రమాదేవి, ఆర్‌ఐ నర్సింహారావు, కారేపల్లి సిఐ తిరుపతిరెడ్డి, ఎస్ఐపి రామారావు, సింగరేణి



ఎంపీపీ మాలోత్ శకుంతల, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్‌నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మేదర వీరప్రతాప్, టోనీ మల్లెల నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ బానోతు దేవుల నాయక్, వాంకుడోత్ గోపాల్ నాయక్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, బానోతు రామ్మూర్తి, మేదరి వీరప్రతాప్, టోనీ సొంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, దూదిపాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్యశిబిరం విజయవంతం

కొణిజర్ల,జనవరి30,(ప్రభాతవార్త):



మండల పరిధిలో పెద్ద మునగాల గ్రామంలో మంగళవారం పశు గ్రామీణ అభివృద్ధి సంస్థ, పశుసంవర్ధశాఖ వారు సంయుక్తంగా పశుగర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాన్ని స్థానిక సర్పంచ్ పరికపల్లి శ్రీనివాసరావు, మండల పశువైద్యాధికారి డాక్టర్ బి.శ్రీనివాసనాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు లింగ నిర్ధారిత కృత్రిమ గర్భధారణ వలన కలుగు రెట్టింపు ఆర్థిక ప్రయోజనాల గురించి అవగాహన చేశారు. ఈ శిబిరం ముందు 21 పశువులకు పశుగర్భకోశ వ్యాధులకు సాధారణ చికిత్సలు, 22 గేదె దూడలకు నత్తల మందు త్రాగించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్ శెట్టి లక్ష్మణవారి, కుదురుపాక యాదగిరి, టి.రాజశేఖర్, ఆర్.కృష్ణయ్య, గ్రామ రైతులు, ఎస్.శ్రీను, కె.అప్పారావు, షేక్ జాని తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఎమ్మెల్సీ ఓటు ఎన్‌రోల్‌మెంట్ చేసుకోవాలి

మహబూబాబాద్‌రూరల్,జనవరి30,(ప్రభాతవార్త): పట్టభద్రులైన ప్రతి ఒక్కరు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య అన్నారు. ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ ఆదేశాల మేరకు ఓటు ఎన్‌రోల్‌మెంట్ ప్రచారంలో భాగంగా మంగళవారం స్థానిక డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ దాసు రాజు, ఉపాధ్యాయ బృందాన్ని కలిసి విద్యార్థుల్లో అవగాహన కల్పించాలన్నారు. అంతేగాకుండా ఓటు ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుటి సురేష్, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు రంజెట్టి వీరేందర్, పింగ్రాల రాందాసు, శంతన్ రామరాజు, గాంధీ వీరన్న, యాకన్న, భాస్కర్ పాల్గొన్నారు.

## నేడు కామేపల్లి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

కామేపల్లి, జనవరి 30 (ప్రభాతవార్త): కామేపల్లి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంను ఎంపీపీ బానోతు సునీత అధ్యక్షతన బుధవారం మధ్యాహ్నం 2:30గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖల పనితీరును సమీక్షించటంతో పాటు ప్రగతి నివేదికలను పరిశీలించడం జరుగుతుందన్నారు. జడ్పీటీసీ, కో ఆప్షన్ మెంబర్, ఎంపీటీసీలు, సర్పంచులు సకాలంలో పాల్గొనాలని కోరారు. అధికారులు అన్ని రకాల నివేదికలతో పాటు ముఖ్యంగా ప్రగతి నివేదికలతో విధిగా హాజరు కావాలని కోరారు.

# కిష్టారం గ్రామ సమస్యలు పరిష్కరిస్తాం :సింగరేణి జిఎం





**సత్తుపల్లి, జనవరి 30, ప్రభాతవార్త:**
సత్తుపల్లి మండలం,కిష్టారం గ్రామం అంబేద్కర్‌నగర్‌కు చెందిన కాలనీ వాసులు ఓపెన్ కాస్టు గని ప్రభావాల మూలంగా ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను పరిష్కరించే విధంగా తమ వంతు కృషి చేస్తామని కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు గ్రామస్థులకు హామీ ఇచ్చారు. అంబేద్కర్ కాలనీకి సమీపంలోని రైల్వే ట్రాక్ ద్వారా నిత్యం కొత్తగూడెంకు రైలు ద్వారా బొగ్గు లోడింగయ్యే సమయంలో దుమ్ము వస్తుందని ఇటీవల రైల్వే ట్రాక్ మీద గ్రామస్థులు ఆందోళన చేయడం జరిగింది. దీనితో పాటు బాంబ్ బ్లాస్టింగ్ మూలంగా ఇల్లు దెబ్బతింటున్నాయని గ్రామంలో పలు వీధులలో రోడ్లు, డ్రైనేజీలు లేక మరియు పాఠశాలలో విద్యార్థులకు ఫర్నీచర్, త్రాగునీటి సౌకర్యం, గ్రంథాలయం లేక తదితర సమస్యలను ప్రజలు ఎదుర్కొంటున్నారని ఇటీవల గ్రామస్థులు ఆందోళన చేపట్టడం జరిగింది. దీనిలో భాగంగా కొత్తగూడెం సింగరేణి జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు ఆధ్వర్యంలో జేవీఆర్, కిష్టారం ఓపెన్ కాస్టు ప్రాజెక్టు అధికారులు ఎస్. వెంకటాచారి, ఎంవి. నర్సింహారావులు కిష్టారం మరియు అంబేద్కర్ కాలనీలో పరిశీలించి ప్రజలు ఎదుర్కొంటున్న సమ్యలను వారు అడిగి తెలుసుకున్నారు. కిష్టారంలోని ప్రభుత్వ హైస్కూల్ మరియు గ్రంథాయాలన్ని , కమ్యూనిటీ హాల్‌ను సందర్శించి వీటికి కావాల్సినటువంటి మరమ్మతులు త్వరగా అయ్యే విధంగా చూస్తామని జిఎం హామీ ఇచ్చారు. అదే విధంగా అంబేద్కర్ కాలనీలో సందర్శించి గ్రామస్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అంబేద్కర్ నగర్ లో నేమ్ బోర్డు మార్చాలని, ప్రతి రోజు దుమ్ము దూలి లేవకుండా వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని, ఓపెన్‌సెడ్, ఆర్‌ఓ ప్లాంట్, సైలో బంకర్ నుండి దుమ్ము లేవకుండా చూడాలని కిష్టారం గ్రామంలో స్కూల్ షెడ్ పై కప్పు రేకులు రిపేర్లు చేయాలని అలాగే గ్రామంలో నెలకొన్న సమస్యల గురించి సింగరేణి జిఎం షాలెం రాజుకు, అధికారులకు వివరించారు. జిఎం వెంట కొత్తగూడెం ఎస్ఓటూ జిఎం కోటి రెడ్డి, సినియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి, సొసైటీ అధ్యక్షులు మామిళ్లపల్లి కృష్ణయ్య, ఎంపిటిసి పాలకుర్తి సునీత రాజు, గ్రామస్థులు ఉడతనేని అప్పారావు, సిహెచ్ ఈశ్వర్, పి. రాజు, ఒడపల్లి నాగమణి, నక్కా మరియమ్మ, మదీన, పాలకుర్తి నాగేశ్వరరావు, కె. ఏసుపాదం, మాచినేని నరేంద్ర తదితరులు ఉన్నారు.

## మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు



**సత్తుపల్లి, జనవరి 30, ప్రభాతవార్త:**
భారత జాతి పిత మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహష్, మాజి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజుల ఆధ్వర్యంలో మంగలవారం గాందీజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం దేశం కోసం శాంతి, సహనాలు ప్రదర్శిస్తూ ఎన్ని కష్టాలు ఎదురైనా దేశ స్వాతంత్రం కోసం పోరాడి లక్ష్యాలు సాధించిన మహనీయుడు మహాత్మాగాందీ అని చైర్మన్ చైర్మన్ కూసంపూడి మహేష్, కొత్తూరు ఉమా మహేశ్వరరావులు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, ఆపార్టీ నాయకులు మాధురి మధు, మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, కౌన్సిలర్లు దేవరపల్లి ప్రవీణ్, మారుతి సూరిబాబు,రఘు, పార్టీ నాయకులు నరుకుళ్ల శ్రీనివాసరావు, మేకల నర్సింహారావు,షేక్. అబ్దుల్లా వినుకొండ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## శ్రీకాంత్ కుటుంబానికి ఆర్థిక సహాయం



**సత్తుపల్లి, జనవరి 30, ప్రభాతవార్త:**
సత్తుపల్లి పట్టణానికి చెందిన జొన్నలగడ్డ శ్రీకాంత్ ఇండియన్ గ్యాస్ డిలవరీ బాయ్‌గా పని చేస్తూ ఇటీవల మృతి చెందాడు కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న శ్రీకాంత్ ఆకస్మికంగా మృతి చెందడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో నెలకొంది. మృతునికి ముగ్గురు కుమార్తెలు సంతానం ఉండటంతో ఆ కుటుంబాన్ని ఆదుకోవాలనే తలంపుతో ఇండియన్ గ్యాస్ యజమాని వందనపు సత్యనారాయణ, కోటగిరి సుధాకర్‌బాబు మంగళవారం రూ. 45 వేల గగదును భార్య, పిల్లలకు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. బాధిత కుటుంబానికి శ్రీ వెంకటేశ్వర ఇండియన్ గ్యాస్ యాజమాన్యం ఆర్థిక సాయం అందించడం పట్ల యాజమాన్యాన్ని పలువురు అభినందించారు.

## మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై చట్టరీత్యా చర్యలు

**- సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య**



**కల్లూరు, జనవరి 30, ప్రభాతవార్త**
18 సంవత్సరాలలోపు పిల్లలు వాహనాలను నడపటం వలన వారి ప్రాణానికి, తోటి రోడ్డు వినియోగదారుల ప్రాణాలకు ముప్పేనని తెలియజేస్తూ, ఒక వేళ వాహనాలను నడిపినట్లైతే మైనర్లపైనా, అదే విధంగా తల్లిదండ్రుల మీద చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య హెచ్చరించారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మంగళవారం కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయురాలు నివేదిత ఆధ్వర్యంలో రహదారి భద్రత అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట పుల్లయ్య మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు గురై తద్వారా జరిగిన రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలను కోల్పోయి అంగవైకల్యం చెందిన ఆయా కుటుంబాల్లోని కుటుంబ సభ్యుల మనోవేదన అంతులేనిదన్నారు. రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాటించి, రోడ్డు ప్రమాదాలను అరికట్టి, వారి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని, అదే విధంగా రోడ్డు మీద ప్రయాణించే తోటి ప్రయాణీకుల ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనాల మీద ప్రయాణించే వారు హెల్మెట్, కారులో ప్రయాణించే వారు తప్పకుండా సీట్ బెల్టును పెట్టుకున విలువైన ప్రాణాలను కాపాడుకోవాల ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా సెల్‌ఫోన్ మాట్లాడుతూ, మద్యం మత్తు, నిద్రమత్తులో అలసటతో ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపకూడదని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మానసిక పరిస్థితి తాను నడుపుతున్న వాహనంపై నియంత్రణ కోల్పోయి, రోడ్డు ప్రమాదాలకు కారకడై తనతోపాటు రోడ్డు దారుల విలువైన ప్రాణాలను బలితీస్తున్నారని తద్వారా తమ కుటుంబంతో పాటు ఇతరుల కుటుంబ సభ్యులు తీరని వేదను మిగులుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూల మలుపుల వద్ద వేగం తగ్గించి హారన్ ఉపయోగించాలని, ఇరుకు వంతెన మీద ఓవర్‌టేక్ చేయరాదని తెలిపారు. ఓవరటేక్ చేయునప్పుడు రోడ్డు ఒక వైపు నుండి మరొక వైపుకు దాటునప్పుడు మిగిలిన వాహనాలు వేగాలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండి ప్రమాదాలకు ఏ మాత్రం ఆస్కారం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అతివేగంతో వాహనాలు నడపటం చాలా ప్రమాదం అన్నారు. ఒక వ్యక్తి ప్రమాదం వలన చనిపోతే ఆ కుటుంబానికే కాకుండా దేశానికి మానవ వనరుల రూపంలో ఎంతో నష్టం జరుగుతుందన్నారు. పాదచారులు, సైకిళ్ళు తొక్కేవారు కూడా రోడ్డు మీద ప్రయాణించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులచే రహదారి ప్రతిజ్ఞ చేయించారు. ఎంతో విలువైన సమాచారం అందించినందుకు గాను పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు కలిసి వెంకట పుల్లయ్యని శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధనా సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




## పది విద్యార్థులకు అల్పాహారం పంపిణి



**పెనుబల్లి, జనవరి 30, ప్రభాతవార్త**
మండల పరిధిలోని వియం. బంజర్ జట్పిహెచ్‌ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఆర్యవైశ్య పెద్దల సహకారంతో మంగళవారం సాయంత్రం అల్పాహారం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఎస్. సత్యనారాయణ, ఆర్యవైశ్య సభ్యులు మిట్టపల్లి కిరణ్, నాగుబండి శ్రీనివాసరావు, చవ్వా మాధవరావు, నాళ్ళ సురేష్‌బాబు, ఉపాధ్యాయులు వనమా నాగేశ్వరరావు, వివి. రామారావు, సైదారావు, సుభాని, వెంకయ్య, డి. లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు 10వ తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో పాసై పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

## వీయం. బంజర్ ఎస్సైగా వెంకటేష్ బాధ్యతలు స్వీకరణ

**పెనుబల్లి, జనవరి 30, ప్రభాతవార్త**



వియం. బంజర్ పోలీస్‌స్టేషన్ నూతన సబ్ ఇన్స్‌పెక్టర్‌గా కె. వెంకటేష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా పనిచేసిన సూరజ్ ఖమ్మం హెడ్ క్వార్టర్స్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేష్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణను కాపాడతానని, మండల ప్రజలు, వివిధ పార్టీలు సహకరించాలని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఎస్సై వెంకటేష్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## సత్తుపల్లిలో మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు



**సత్తుపల్లి, జనవరి 30, ప్రభాతవార్త:**
భారత జాతి పిత మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ చిత్ర పటానికి చిత్ర పటానికి మరియు ప్రధాన రహదారి పక్కన ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ పూల మాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రిటీష్ పాలకుల చేతిలో ఉన్న దేశాన్ని అహింసా, సత్యాగ్రహాలే ఆయుధాలుగా మలుచుకొని దేశానికి స్వతంత్రం తీసుకొచ్చిన గొప్ప మహనీయుడు మహాత్మాగాంధీ అని ఆమె కొనియాడారు. మహనీయుడు మహాత్మాగాంధీ అడుగు జాడల్లో మనమంతా నడుస్తూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ నున్నా రామకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, కౌన్సిలర్లు దూదిపాల రాంబాబు, గ్రాండ్ మౌలాలి, కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల నర్సింహారావు, కొత్తూరు ప్రభాకర్‌రావు, పసుమర్తి చందర్రావు, గోలి ఉషారాణి శ్రీనవాసరెడ్డి, బత్తుల భరత్, దొడ్డా శ్రీనివాస్, కమల్‌పాషా, కొత్తగూడెం సింగరేణి ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గావ్ ఛలో, భస్తీ ఛలో విజయవంతం చేయండి

**నేలకొండపల్లి, జనవరి 30 (ప్రభాతవార్త):** ఫిబ్రవరి 2వ తేదీన ఉదయం 10గంటలకు నేలకొండపల్లి నందు జరుగనున్న గావ్ ఛలో, భస్తీ ఛలో (పల్లెకు పోదాం అభియాన్) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి పార్టీ నేలకొండపల్లి మండల గావ్ ఛలో, భస్తీ ఛలో అభియాన్ కన్వీనర్ కోటి హనుమంతరావు పిలుపు నిచ్చారు. మంగళవారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో కోటి హనుమంతరావు మాట్లాడుతూ ఈ సందర్భంగా జరిగే సమావేశంకు ముఖ్యఅతిధులుగా గావ్ ఛలో, భస్తీ ఛలో అభియాన్ రాష్ట్ర కన్వీనర్, బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, జిల్లా కన్వీనర్ దొంగల సత్యనారాయణ, జిల్లా కోకన్వీనర్ చావా కిరణ్, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్, మండల బిజెపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, కార్యదర్శి పొగర్తి సుధాకర్, బిజెపి మైనార్టీమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్.షరీఫుద్దీన్ తదితరులు హజరౌతారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు, బూత్ కన్వీనర్‌లు, అనుభంద సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.






# పంచాయతీ పాలకవర్గ సభ్యులకు వీడ్కోలు

**ఖమ్మం రూరల్, ప్రభాతవార్త** మండలంలోని ఆరెంపుల గ్రామ పంచాయతీ పాలకవర్గ బాధ్యతలు నేటితో ముగియడంతో వీడ్కోలు సభను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పేరుమాళ్లపల్లి మోహన్‌రావు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ దావూద్, కాంగ్రెస్ నాయకులు చింతమల్ల రవి, వల్లూరి పట్టాభి, బిఆర్ఎస్ నాయకులు ముంచు నారాయణ, జానకి రాములు మాట్లాడుతూ పాలకవర్గంపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన పాలకవర్గ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. సర్పంచ్ చింతమల్ల పద్మ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సమావేశాల్లో నిర్ణయాలకు ఏకగ్రీవం ఆమోదించిన పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రకృతి వనం, నర్సరీ, శ్మశాన వాటిక, డంపింగ్ యార్డు, సిసి రోడ్లు ఏర్పాటు చేసుకున్నామని, ప్రతి ఇంటికి నిరంతరాయంగా తాగునీరు అందించామన్నారు. గ్రామ సర్వతోముఖాభివృద్ధి పథంలో నడవడానికి తోడ్పడిన కార్యదర్శి రావూరి శివకు , వార్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బండి సతీష్, పాలకవర్గ సభ్యులు వల్లూరి సీతారామ్‌రెడ్డి, గుండె స్వరూప, షేక్ జానీమియా, బాలకృష్ణ, నారమ్మ, సుహాసిని, రజిత, రామచంద్రయ్య, ధనలక్ష్మిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పుప్పాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మాగాంధీ ఆశయాల సాధన కోసం కృషి చేయాలి

**నేలకొండపల్లి, జనవరి 30 (ప్రభాతవార్త):** జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ప్రధాన కార్యదర్శి యలమద్ది లెనిన్, కోశాధికారి తెల్లగొర్ల చిన్న లింగస్వామి పిలుపు నిచ్చారు. మంగళవారం నేలకొండపల్లి నందు భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పెట్రోల్‌బంక్ సెంటర్ నందు గల మహాత్మాగాంధీ విగ్రహంకు వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు సర్వీస్ సొసైటీ సభ్యులు గెల్లా జగన్‌మోహన్‌రావు, ఏటుకూరి ప్రకాషరావు, పొన్నగాని శ్రీనివాసరావు, పచ్చా తిరుపతయ్య, భవనాసి దుర్గారావు, వల్లంచెట్ల భాస్కరరావు, మెట్లచెరువు సర్వేశ్వరరావు, కొమ్మూరి నరేష్, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాజారామ్‌పేట పిఏసిఎస్ అధ్యక్షుడుగా బాలాజీనాయక్

**నేలకొండపల్లి, జనవరి 30 (ప్రభాతవార్త):** రాజారామ్‌పేట పిఏసిఎస్ నూతన అధ్యక్షుడుగా మంగాపురంతండాకు చెందిన ధీరావత్ బాలాజీనాయక్ మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ఇక్కడి పిఏసిఎస్ అధ్యక్షుడు వగిడిపత్తి శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో రాజారామ్‌పేట పిఏసిఎస్ ఉపాధ్యక్షుడుగా ఉన్న ధీరావత్ బాలాజీనాయక్ సొసైటీ అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సొసైటీ నూతన అధ్యక్షుడుగా పదవి బాధ్యతలు చేపట్టిన ధీరావత్ బాలాజీనాయక్ మాట్లాడుతూ సొసైటీ అభివృద్దితో పాటు రైతుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజారామ్‌పేట పిఏసిఎస్ పాలకవర్గం సభ్యులు, సొసైటీ ఉద్యోగులు, పాల్గొన్నారు.



# అమనగల్ పాఠశాలలో యంగ్‌ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాం



**మహబూబాబాద్‌రూరల్,జనవరి30,(ప్రభాతవార్త** మండలంలోని అమనగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల ఉపాధ్యాయుడు బలాష్టి రమేష్ అధ్యక్షతన యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కళ్లెం వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రకృతిలో మర్రిచెట్టును మదర్‌ట్రీగా భావిస్తారని దానిపై అనేక రకాల జీవరాసులు నివసించి అవి విసర్జించిన మలం ద్వారా రకరకాల విత్తనాలు వేదజల్లబడి దానికింద అనేక రకాల మొక్కలు మొలుస్తాయని అందుకే మర్రిచెట్టును మదర్‌ట్రీగా భావించి పూజలు చేశామన్నారు. నీటి సంరక్షణకు మన ప్రాంతాలలో ఇంకుడు గుంతలు, చెక్‌డ్యాంలు గట్లు నిర్మించి భూగర్భ జలాల నీటిమట్టాన్ని పెంచాలని నీటిని ఆదా చేయకపోతే పంటల ఉత్పత్తికి, త్రాగునీటికి కొరత ఏర్పడి ప్రపంచ దేశాల మధ్య నీటికోసం కొట్లాటలు మొదలై మరో ప్రపంచ యుద్దానికి దారితీస్తుందన్నారు. అంతియంగా పరావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం, నీటి సంరక్షణ, నేల సంరక్షణ అనివార్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేశబోయిన వెంకన్న, పి.జనార్ధన్, బాలాజీ,యుగందర్‌గౌడ్ పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మాగాంధీ వర్ధంతి



**అన్నపురెడ్డిపల్లి, జనవరి 30, (ప్రభాతవార్త** జాతాపిత మహాత్మాగాంధీ 76 వ వర్ధంతిని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయంలోని మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సత్యం, అహింసా మార్గాలని ఆయుధంగా చేసుకున్న మహాత్ముని అడుగుజాడలలో ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు దోసపాటిశంకరరావు, గ్రామ పెద్దలు వనమా గాంధీ, జంగాల శ్రీనివాసరావు, దారా ప్రవీణ్, ప్రదీప్, దోసపాటి రాంబాబు, శ్రీను, శీతయ్య, పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

# రెడ్యాల పాఠశాలల అవగాహన సదస్సు

**మహబూబాబాద్‌రూరల్,జనవరి30,(ప్రభాతవార్త** మండలంలోని రెడ్యాల ఆశ్రమ పాఠశాలలో వంట పద్ధతులు, ఆహార భద్రతపై మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిధిగా డిడి ఎర్రయ్య పాల్గొన్నారు. 4వ తరగతి ఉద్యోగులకు వంట పద్ధతుల గురించి వివరించారు. అనంతరం ఇటీవల జరిగిన ఖోఖో జాతీయస్థాయి క్రీడలో ప్రతిభ కనబర్చి సెలెక్ట్ అయిన సందర్భంగా ఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల 10వ తరగతి విద్యార్థి జె.పండును శాలువాతో సత్కరించి అభినందించారు. అదేవిధంగా కురవి పాఠశాల నుండి బి.నందిని కూడా ఎంపికైనట్లు ఆయన తెలిపారు. అనంతరం జిల్లా స్పోర్ట్స్ అధికారి మోహన్‌నాయక్‌ను అభినందించారు.



# బాధిత కుటుంబానికి రూ.1లక్షా 85వేల చెక్కు అందజేత



**నేలకొండపల్లి, జనవరి 30 (ప్రభాతవార్త):** కొర్లగూడెం గ్రామంకు చెందిన వరికుప్పల గోపి ఇటీవల మృతి చెందారు. దీంతో నేలకొండపల్లి మండల ఫోటో,వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యుడైన మృతుడు వరికుప్పల గోపి కుటుంబ సభ్యులకు రూ.1లక్షా 85వేల నగదు చెక్కును మంగళవారం నేలకొండపల్లి నందు ఫోటో,వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌కే.హుస్సేన్ అందచేసారు. ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ కుటుంబానికి తమ సంఘం ఆర్థిక భరోసా అందచేస్తూ అండగా ఉంటుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫోటో,వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు వేములూరి నాగరాజుదేవర, మర్రెల నాగేశ్వరరావు, నేలకొండపల్లి మండల ఫోటో,వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆంజనేయులు, కార్యదర్శి కొమ్మూరి నరేష్, జిల్లా, మండల నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, మల్లెల వీరన్న, వల్లాల ఉపేందర్, దండా సత్యనారాయణ, దండా శ్రీనివాసరావు, కొత్తకొండ వెంకటేశ్వరరావు, సిద్దెల శ్రీనివాసరావు, రామగిరి రవి, ఆదాం, అచ్చిబాబు, మౌలానా, నరేష్, రమేష్, సుబ్బారావు, చారి, నాగేశ్వరరావు, రామకృష్ణ, జానీ, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పారావుపేట ఫ్యాక్టరీలో ఔట్‌సోర్సింగ్ గోల

## రెండు అధికార కేంద్రాల నిర్ణయమే కీలకం
## చిన్న ఉద్యోగుల పొట్ట కొట్టొద్దంటున్న హితులు
## రాజకీయాల్లో నలుగుతున్న ఫెడరేషన్ ఉద్యోగులు

దమ్మపేట/దమ్మపేట ఏజన్సీ: ప్రభాతవార్త



అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో ఒక ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి నియామకం మీద రభస మొదలయింది. కనీస విద్యార్హత లేకున్నా ఏకంగా డిస్పాచ్ విభాగపు బాధ్యతలు కట్టబెట్టారనే ఆరోపణతో రాజకీయం రగులుకుంది. రెండు అధికార కేంద్రాలమధ్యన ఈ వ్యవహారం రకరకాల మలుపులు తిరుగుతున్నట్లు ప్రచారం కొనసాగుతుండగా, ఇందులో ఒకరేమో చాలా సీనియర్. మరొకరు ఈ మధ్యనే నిలదొక్కుకున్న వారు. ఆ చిరుద్యోగి కుటుంబం గడచిన సాధారణ ఎన్నికల్లో నాటి అధికార బీఆర్ఎస్ విజయానికి అలుపెరుగని పోరాటం చేసినందున, తక్షణం తొలగించాలని ఒక కేంద్రం., లేదులేదు., అలా కడుపులు కొట్టొద్దంటూ మరో అధికారం పరస్పర విభిన్న నిర్ణయాలతో బంతులాటాడుతున్నారని ధృవపడని వార్త. ఇది చిలికి చిలికి గాలివానలా విజృంభించి తెలంగాణా నూనెగింజల సమాఖ్య సీనియర్ ఉద్యోగుల తలకి రోకటిపోటయిందంటున్నారు. ఐతే చివరికి తీయాలా వద్దా అనే విషయంలో నిర్ణయం ప్రస్తుతానికి వాయిదా పడ్డప్పటికీ, వ్యవహారం మాత్రం సామాన్య ప్రజల్లోకి వెళ్ళింది. చదువుకున్న విద్యావంతులెందరో ఖాళీగా ఉన్నా., ఫ్యాక్టరీ యాజమాన్యం మాత్రం ఇలా తమకు నచ్చిన వారిని ఈవిధంగా అందలాలెక్కిస్తూ పక్షపాత ధోరణులకు పాల్పడుతూ నిరుద్యోగుల పొట్టలు కొడుతున్నారనే విమర్శలు పుట్టుకొస్తున్నాయి. లోలోపల వీళ్ళు ఏం చేసినా గుట్టుచప్పుడు కాకుండా వ్యవహారాలు నడుపుతున్నారని ఆరోపణలు పెచ్చుమీరుతున్న వేళ, వీళ్ళ నియామకాలను (ఇందులో ఇద్దరు ఉన్నారు) మాత్రం ఫెడరేషన్ సమర్ధించుకుంటున్నది. 2016లో ఫ్యాక్టరీ మొదలెట్టినప్పుడు "లైజనింగ్" కోసం ఒకరిని అపాయింట్ చేశామని, ఒకరకంగా ఈ రిస్క్‌జాబ్ చేసిన వారికి ఉపాధి అందించడం ఆనవాయితీనే అని పేరు వెల్లడించేందుకు ఇష్టపడని ఓ ఫెడరేషన్ సీనియర్ అధికారి ప్రభాతవార్తకు సమాధానమిచ్చారు. అప్పారావుపేటలో ఎకరానికి ఇంతని ధర నిర్ణయించేసి, చట్టపరిధిలోనే భూసేకరణ చేశారు. ఇక ఇక్కడ రిస్క్‌పెట్టుకుని వాళ్ళనీ వీళ్ళనీ మచ్చిక చేసుకుని ఫ్యాక్టరీ నిర్మాణానికి లైజనింగ్ చేసేంత అవసరం ఇక్కడ ఉన్నదా అనే ప్రశ్నలు సహజంగానే ఉంటాయి. ఈ వాదన సరికాదని యూనిట్ కోసం ఎన్నోరకాలుగా శ్రమించామని ఇవతలివాళ్ళూ చెబుతారు. ఏది ఏమైనా సరే ఏదో జరిగిపోయింది ఇన్నేళ్ళతరువాత చిరుద్యోగుల పొట్టలు కొట్టడం సమంజసం కాదనే అభిప్రాయాలూ లేకపోలేదు



## పత్తికొనుగోళ్లపై అదనపు కలెక్టర్ సమీక్ష

కొత్తగూడెం, జనవరి 30 – ప్రభాతవార్త:

జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అధ్యక్షతన మంగళవారం ఐడీవోసీ కార్యాలయంలో సీసీఐ వారిచే పత్తి కొనుగోళ్లపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీసీఐ వారు ఇప్పటి వరకు కొనుగోళ్లపై సమీక్షించారు. ఇప్పటి వరకు కొనుగోలు చేసిన వివరాలు మంజిత్ కాటన్ మిల్ నుంచి 4246 మంది రైతుల ఉంచి 1,04,019 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసి దానికి గాను రూ.61.43 కోట్లు చెల్లించారు. అనుశ్రీ ఇండస్ట్రీస్ బూర్గంపాడు వారు 1870 మంది రైతుల నుంచి 61,367 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసి దానికి గాను రూ.33.67 కోట్లు రైతులకు చెల్లించారు. సీతారామా జిన్నింగ్ మిల్ అశ్వాపురం వారు 1628 మంది రైతుల నుంచి 34,701 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశారు. వారికి రూ.30.27 కోట్లు చెల్లించారు. శ్రీలక్ష్మి ప్రియ కోటెక్స్ కారేపల్లి వారు 1313 మంది రైతుల వద్ద నుంచి 32,725 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసి దానికి రూ.20.69 కోట్లు చెల్లించారు. ఇప్పటి వరకు మొత్తం 9057 మంది రైతుల వద్ద నుంచి 2,52,812 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసి రూ.146.06 కోట్లను చెల్లించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఏంఎ ఆలీమ్, జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు, జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ కార్యదర్శులు, సీసీఐ సీపీవోలు పాల్గొన్నారు.



## మనోహరంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం మంగళవారం మనోహరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్ధపు బిందులో మంగళవాయిద్యాలు, వేద మంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అబిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వా నాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవ మూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యా ణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతా రామ చంద్రస్వామి వార్లను చూస్తూ తరించి పోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మ యత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యా ణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణ లడ్డూ, శ్రీస్వామివారివస్త్రాలు, అక్షతలుపంపిణీ చేశారు.

## నిత్యావసర వస్తువుల స్టాక్ వివరాలు పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి





**- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**

కొత్తగూడెం, జనవరి 30 – ప్రభాతవార్త:

వ్యాపారస్తులు నిత్యావసర వస్తువుల స్టాక్ వివరాలు ప్రతీ శుక్రవారం ప్రభుత్వ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ ప్రియాంక ఆల ఆదేశించారు. ఐడీవోసీ సమావేశ మందిరంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా అధికారులు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, వర్తక వాణిజ్య వ్యాపారస్తులతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో 1,59,432 ఎకరాల్లో వరి సాగు అవుతుందని అన్నారు. 90 శాతం రైతులు సన్నబియ్యపు ధాన్యం, మిగిలిన 10 శాతం రైతులు దొడ్డుబియ్యం ధాన్యం పండిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 6 వేల ఎకరాల్లో పప్పు దినుసులు పంటలు పండిస్తున్నారని అన్నారు. మన జిల్లాలో వరి సాగు ఎక్కువగా జరుగుతుందని, బియ్యం, పప్పులు, వంట నూనెల స్టాక్ తప్పక ఆన్‌లైన్ చేయడంతో పాటు జిల్లా పౌర సరఫరాల అధికారికి నివేదిక అందజేయాలని అన్నారు. నిత్యావసర వస్తువులు అక్రమంగా దాచిపెట్టి అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని అన్నారు. ప్రజలు ఇళ్లలోని ఖాళీ స్థలంలో కూరగాయల పెంపకం చేపట్టే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతీవారం పౌర సరఫరాల సిబ్బంది వ్యాపార దుకాణాలను తనిఖీ చేసిన నివేదికలు అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, పౌర సరఫరాల అధికారి రుక్మిణి దేవి, డీఎం త్రినాథ్‌బాబు, డీఏవో అభిమన్యుడు, జిల్లా ఉద్యాన అధికారి మరియన్న, మార్కెటింగ్ అధికారి ఆలీం, మార్క్‌ఫెడ్ డీఎం సునీత పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు చిరస్మణీయం : ఎస్పీ



కొత్తగూడెం క్రైం, జనవరి 30 – ప్రభాతవార్త:

స్వాతంత్ర్య సమరయోధులను స్మరిస్తూ జిల్లా ఎస్పీ కార్యాలయంలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. అమరవీరుల త్యాగాలు చిరస్మరనీయమని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. కేంద్ర హోంశాఖ ఉత్తర్వుల మేరకు జాతీయ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అందరూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. దేశం కోసం ప్రాణం త్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు మర్చిపోలేవని, అదే విధంగా గాంధీజి వర్ధంతి సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రతీ ఏడాది జనవరి 30న భారతదేశం అంతా ఈ కార్యక్రమానిన జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడషనల్ ఎస్పీ విజయ్‌బాబు, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, సీఐ వెంకటేశ్వర్లు, కార్యాలయం ఏవో జయరాజు, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్లు నాగరాజు, రాజువర్మ, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు సుధాకర్, కృష్ణారావు, ఐటీకోర్ సిబ్బంది, డీపీవో సిబ్బంది పాల్గొన్నారు.

## మణుగూరులో పర్యటించిన ఆర్డీవో మంగీలాల్

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 30 ః



మణుగూరు మండలంలో భద్రాచలం ఆర్డీవో మంగీలాల్ మంగళవారం పర్యటించారు. ఈ పర్యటనలో మండలంలోని రామానుజవరం గోదవరి తీర ప్రాంతంలో సీతమ్మసాగర్ నిర్వాసిత రైతుల భూముల పట్టాలు పరిశీలించారు. ఇప్పటి వరకు ఫ్యాకేజీ అందక ఇబ్బంది పడుతున్న రైతులతో కలిసి భూములు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాఘవరెడ్డి, నిర్వాసిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలి

**-ఫిబ్రవరి 3న ఛలో ఢిల్లీ: పీడీఎస్‌యు**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానం-2020 ఉపసంహరించుకోవాలని పీడీఎస్‌యు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3వ తారీకు న్యూఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద వేలాది మందితో జరిగే మహాధర్నాని విజయవంతం చేయాలని మంగళవారం నగరంలో ఉన్న ఉమెన్స్ మహిళా కళాశాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో గోడ పోస్టర్ ఆవిష్కరించడం జరిగిందని పీడీఎస్‌యు జిల్లా కార్యదర్శి జి.మస్తాన్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అడ్డు అదుపు లేని విద్య వ్యాపారీకరణ, విద్యా ప్రైవేటీకరణ, విద్యా కార్పొరేటికరణని అమలు చేయడం మోడీ ప్రభుత్వం చేస్తున్నదన్నారు. ఇటీవల సిబిఎస్ఈ సిలబస్ పేరుతో మహనీయులైన భగత్ సింగ్ అంబేద్కర్ జ్యోతిబాయ్ పూలే రామస్వామి లాంటి వారి జీవితం పాటలను తొలగించిందని, విద్యార్థి ఉన్నంత చదువులకు వీళ్ళ పేర్లను తీసేయడాన్ని త్రివేవంగా కనిపిస్తున్నాయని, తక్షణమే నూతన విద్యా విధానాన్ని 2020ను రద్దు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పీడీఎస్‌యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు జిల్లా నాయకులు సాగర్, రామకృష్ణ గాంధీ, పీడీఎస్‌యు కళాశాల నాయకురాలు సమీరా, నాగేశ్వరి, శృతి, సుస్మిత, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# విద్యకు అధిక నిధులు కేటాయించాలి -టీపీటీఎఫ్



*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త ::*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు గత కొన్ని సంవత్సరాలుగా సరిపడా నిధులు కేటాయింపులు చేయడం లేదని, పైగా ప్రతి సంవత్సరం కేటాయింపులు తగ్గిస్తున్నారని ప్రసుతత ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం 2.5 శాతం రాష్ట్ర ప్రభుత్వం 6.57 శాతం మాత్రమే నిధులు కేటాయించిందని, విద్యను ఒక ప్రాధాన్యత లేని రంగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిగణిస్తున్నాయని తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) రాష్ట్ర, జిల్లా నాయకులు మునిగడప రామాచారి, బుటారి రాజులు తెలిపారు. ఫిబ్రవరి 11, 12 తేదీలలో ఖమ్మంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి ద్వితీయ విద్యావైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ భద్రాచలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులను కలుసుకుని ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా నాయకులు మునిగడప రామాచారి, బుటారి రాజులు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలో 26076 పాఠశాలలు ఉండగా, 6678 సింగిల్ టీచర్ బడులు, ఏడు వేల బడులలో ఐదు తరగతులకు గాను ఒకటే గది ఉన్నదని, ఉపాధ్యాయులు సరిపడా లేక పర్యవేక్షణ అధికారులు లేక విద్యారంగం నష్టపోతున్నదని, రాష్ట్రంలో ఉన్న 70లక్షల మంది బాల బాలికలకు రాజ్యాంగం ప్రకారం ఎలాంటి వివక్షతకు తావు లేకుండా సమానమైన, నాణ్యమైన విద్యను అందించాలని డిమాండ్ చేశారు. ఆరంభ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రముఖ ప్రొఫెసర్లు, ప్రభుత్వ ప్రముఖులు, తదితరులు పాల్గొననున్నారని పేర్కొన్నారు. కావున ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాలని మునిగడప రామాచారి, బుటారి రాజులు కోరారు.

## విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి

**-డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ**

*భద్రాచలం ప్రభాతవార్త:*



గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న గిరిజన విద్యార్థులకు ఇంటి భోజనాన్ని మరిపించే రుచికరమైన ఆహార పదార్థాలు, మెనూ ప్రకారం పరిశుభ్రత పాటించి పిల్లలకు వడ్డించాలని, అందుకు వర్కర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ అన్నారు. మంగళవారం ఐటీడీఏ పక్కన గల గిరిజన భవనంలో రుచికరమైన ఆహార పదార్థాల తయారీ, పరిశుభ్రతపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా ఆమె పాల్గొని, విద్యర్థులకు కుక్, కామాటిలు, నాలుగో తరగతి సిబ్బంది, డైలీ వేజ్ వర్కర్లు, ఔట్సోర్సింగ్ వర్కర్లు కలిసి వంట చేసిన పదార్థాను ఆమె పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ.. మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాలలో నివసించే నిరుపేదలపై ఆదివాసీ గిరిజన కుటుంబాలు, మన గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలపై, ఎంతో నమ్మకంతో పిల్లలను చేర్పిస్తారని, వారికి చదువుతోపాటు మెనూ ప్రకారం పౌష్టికరమైన ఆహారం అందించే బాధ్యత మన పైన ఉన్నందున, అందుకు వర్కర్లు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి రుచికరమైన వంటకాలు వండిన తర్వాత హెచ్ఎం, వార్డెన్లు రుచిచూచిన తర్వాతనే పిల్లలకు వడ్డించాలని, ఏమాత్రం అజాగ్రత్త చేసిన పరిశుభ్రత పాటించకపోయిన, నాసిరకం వస్తువులు వాడిన, పిల్లల ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉన్నందున, వారు పనిచేసే పాఠశాలల పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, అలాగే వంటగది, డైనింగ్ హాల్, డార్మెటరీ ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని అన్నారు. ప్రతిరోజు మేను ప్రకారం వంటకాలు తయారు చేసే విధంగా సంబంధిత ఏటీడీఓలు, అధికారుల పర్యవేక్షణ జాగ్రత్తగా చూసుకోవాలని, ముఖ్యంగా పిల్లలకు బలవర్ధకమైన ఆహారం ప్రతిరోజు అందే విధంగా చూడాలని ఆమె వర్కర్లకు సూచించారు. అనంతరం వర్కర్లు వండిన ఆహార పదార్థాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ ఇక్కడ తయారుచేసిన విధంగానే ప్రతి న్స్టిట్యూషన్లో తయారుచేసి అధికారుల మన్ననలు పొందాలని, అందుకు నాలుగో తరగతి సిబ్బంది కష్టపడి ప్రత్యేక శ్రద్ధతో మీ సొంత పిల్లలకు ఏ విధంగా ఆహారం ఇంట్లో తయారు చేస్తారో ఆ విధంగా మీరు పనిచేసే చోట రుచికరమైన ఆహారం తయారు చేసి పిల్లలకు వడ్డించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంవో రమణయ్య, ఇల్లందు ఏటిడిఓ రూపా దేవి, భద్రాచలం ఏటీడీఏ నరసింహారావు, మెడికల్ సిబ్బంది, హెచ్ఎంలు, హెచ్డబ్ల్యూఓలు, వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి: సిఐటియు

*ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:*

స్థానిక మంచి కంటి భవనం ఖమ్మంలో సిఐటియు టూ టౌన్ మండల మహాసభ నారపోగు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో సిఐటియు ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మ విష్ణువర్ధన్, కళ్యాణం వెంకటేశ్వరావు పాల్గొని, మాట్లాడుతూ.. సార్వత్రిక సమ్మెను, గ్రామీణ బందును ప్రతి ఒక్కరు జయప్రదం చేయాలని కోరారు. టూ టౌన్ మండల కన్వీనర్‌గా నారపోగు నాగేశ్వరరావు, 17 మందితో కన్వినింగ్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై.విక్రమ్, పి.రమ్య, జె.ఉపేందర్, జిల్లా నాయకులు నర్ర రమేష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## అతివేగం, ఓవర్‌టేక్ చేయడం మానుకోవాలి

*భూపాలపల్లి రూరల్, జనవరి 30 ప్రభాతవార్త:*

లారీ డ్రైవర్లు అతివేగంగా వెళ్లడం, ఓవర్‌టేక్ చేయడం వంటివి మానుకోవాలని భూపాలపల్లి డీఎస్పీ రాములు అన్నారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో లారీ డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాల నివారణకై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా లారీలను నడిపిప్రమాదాలకు కారకులు కావద్దన్నారు. తమ వెనుక కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారనే విషయాన్ని ఆలోచన చేయాలన్నారు. అలాగే, ప్రతీ ఒక్కరు తప్పక లైసెన్సులు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శ్రావణ్‌కుమార్, సంధ్యారాణితో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కళాకారులందరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలి

*ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:*

కళాకారులందరిని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కళాకారులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అభిమాన కళాకారులందరూ గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిలుపుమేరకు ఖమ్మం పది నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేసిన కళాకారులు, కవులు, గాయకులు, రచయితలు అందరూ గత ప్రభుత్వం కళాకారులను విభజించి కళాకారులను వంశించి వారికి అనుకూలంగా ఉన్న కొంత మందిని మాత్రమే సారధులుగా తీసుకొని మిగతా వారికి అన్యాయం చేసిన విధానాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ తరపున కళారూపాలు ప్రదర్శించి ప్రభుత్వం చేపట్టబోయే పథకాలను ప్రజలకు వివరించడంలో తమ ఆటపాట ద్వారా ప్రజానీకానికి తెలియ చేయడానికి సాంస్కృతిక బృందం ఏర్పాటు చేయాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగాన్ని స్థానిక ఎస్సార్ కన్వెన్షన్ హాల్‌లో సమావేశం ఏర్పాటు చేసుకొని నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగంలో పనిచేయడానికి కళాకారులు అందరికి అవకాశం ఉంటుందని తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టబోయే పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు నంద్యాల నాగేశ్వరరావు, అధ్యక్షులు గుడిపల్లి పుల్లారావు, ప్రధాన కార్యదర్శి అరెంపుల సతీష్, కోశాధికారి పెద్దపాక విజయ్, మహిళ అధ్యక్షురాలు పత్తిపాటి లక్ష్మీకాంతం, సహాయ కార్యదర్శి కాలంగి లలిత, ప్రచార కార్యదర్శి భూక్య రమేష్, ఉపాధ్యక్షులు ఎస్.కె.ఫక్రుద్దీన్, చేకూరి నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు పాగి దీపు, గురవయ్య, నరేష్, లక్ష్మణ్, శాంతి, భవాని, శంకర్ తదితర కళాకారులు పాల్గొన్నారు.

## మహాత్మ గాంధీకి నివాళులు అర్పించిన పువ్వాళ్ల దుర్గాప్రసాద్

*ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:*

జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంజీవరెడ్డి భవన్‌లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. అఖండ భారతవానికి స్వేచ్ఛ స్వాతంత్ర్యన్ని అందించి పోరాట మార్గాన్ని చూపిన శాంతి దూత, జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు రాయల నాగేశ్వరావు, ఐఎన్‌టీయుసీ రాష్ట్ర నాయకులు జలీల్, నగర కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా ఐఎన్‌టీయుసీ, ఓబీసీ, మైనార్టీ, సేవాదళ్ అధ్యక్షులు కొత్తా సీతారాములు, పుచ్చకాయల వీరభద్రం, సయ్యద్ గౌస్, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, మిక్కిలినేని మంజుల తదితరులు పాల్గొన్నారు.

## కాసరబాద కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పాయం

*అశ్వాపురం,జనవరి30,ప్రభాతవార్త.*



మండలపరిధిలోని మొండికుంట గ్రామానికిచెందిన కాసరబాద శాంతమ్మ(88)సోమవారం సాయంత్రం అనారోగ్యంతో మృతిచెందగా మంగళవారం ఉదయం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఉమ్మడి ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య ముత్తినేని శ్రీనివాసరావు కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలసి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి. మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించారు.

**పలువురి పరామర్శ :**మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి సర్పంచ్ మర్రి మల్లారెడ్డి ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్ సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు బొల్లోజు అయోధ్య జిల్లా కార్యవర్గసభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి కమటం వెంకటేశ్వరరావు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ కాసరబాద శాంతమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

## అభాగ్యురాలికి అండగా నిలిచిన జయశంకర్ ఫౌండేషన్

*భూపాలపల్లి రూరల్, జనవరి 30 ప్రభాతవార్త:*

భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని సెగ్గంపల్లికి చెందిన జనగాం గౌరీశ అనారోగ్యంతో బాధపడుతుండగా జయశంకర్ ఫౌండేషన్ అండగా నిలిచింది. వారి అనారోగ్య, ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని చలించిపోయి జయశంకర్ ఫౌండేషన్ అధ్యక్షులు అయిలి మారుతి రూ. 2500 ఆర్థిక సహాయం25 కేజీల బియ్యాన్ని అందించి మానవతాను చాటుకున్నారు. ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం అందించేలా కూడా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

